

నిత్యపత్రిక సత్యం నిజమైతం

# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

మంగళవారం 13-10-2026 పేజీలు : 08 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 173 రూ॥ 6.00




ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ



కేసీఆర్ పాలనలో తెలంగాణ



కాంగ్రెస్ పాలనలో తెలంగాణ




# అటు ఎల్ నినో గండం.. ఇటు కోరి కోరి తెచ్చుకున్న కష్టం!?

నేటిధాత్రి Exclusive




ఛీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


- ఎవరినీ నిందించలేక రైతన్న సతమతం!
- తనను తాను నిందించుకుంటూ దిగమింగు కుంటూ
- ఉమ్మడి రాష్ట్రంలో ఏండ్లకేండ్లు అప్రకటిత క్రాప్ హాలిడేనే!
- కాలమైనా ఆనాడు నమ్మకం లేని వ్యవసాయమే!
- చెరువులు నిండినా గుండె చెరువు చేసుకొని సాగు చేసుకోవడమే!
- ఆనాడు తెలంగాణ ఎండిన బతుకే!
- తెలంగాణ వచ్చినా ఈనాడు ఎండుతున్న పొలమే.
- నీళ్ళు కానరాని బావులే.. ఎండిన బోర్లే!
- మంచి నీటికి ఇక కటకటే!
- అప్పుడు పాలకులు, కాలం రెండు కాటేసినవే!
- అన్నమో రామచంద్రా అని ఆకలి కేకలు పెట్టినా వినని వాళ్ళే!
- అప్పుడు దిక్కులేక ఆ పార్టీలకే ఓట్లేసి గెలిపించుకున్నోళ్ళే!
- పదేళ్లు పండగ చూసి ఇక ఎండే కాలం రాదులే అనుకున్నారు!
- బతకపోయిన బతుకులు మర్చిపోయారు.
- కడుపు నిండగానే కాకమ్మ కథలు కమ్మగా విన్నారు.
- కోరి కోరి కష్టం తెచ్చి పెట్టుకున్నారు.
- ఇప్పుడు రైతు గురించి మాట్లాడే దిక్కు లేకుండా చేసుకున్నారు.
- పాలకులను ప్రశ్నించే హక్కు రైతు కోల్పోయాడు.
- పాలకుల నిందించే నైతికత లేకుండా చేసుకున్నాడు.
- రాజకీయాలలో మార్పు కోరుకున్నారు.
- కోరికోరి కష్టం నెత్తిన పెట్టుకున్నారు.
- కష్టం రాగానే కేసీఆర్ ను గుర్తు చేసుకుంటున్నారు.
- చిలుకకు చెప్పినట్లు కేసీఆర్ చెప్పితే పెడ చెవిన పెట్టుకున్నారు.

హైదరాబాద్, నేటిధాత్రి:

కాలం పెట్టిన శాపమా? పాలకుల నిర్లక్ష్యమా? ఎల్‌నినో భూతమా? కరువు రక్కసి కాటు రోగమా? ప్రజలను ఏమార్చడం అంటే పాలకులు తమను తాము మోసం చేసుకుంటున్నట్లే లెక్క. తెలంగాణను మళ్లీ కరువు భూతం కభలిస్తోంది. కారణం ఎవరు? కాలమేనా కారణమా? పాలకులు అలసత్వం కూడా తోడయ్యిందా? తెలంగాణ ఎందుకు ఎండుతోంది? ఏపిఎందుకు పండుతోంది? అని బి ఆర్ఎస్ ప్రశ్నిస్తోంది. ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రైతులు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. అందుకు నింద కాలం మీద తోసేస్తే సరిపోతుందా? ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు కరువు,కష్టాలు, నష్టాలు అనేది సర్వసాధారణమే!! ఆనాటి పాలకులు చేసిన అన్యాయమే 90శాతం వుంది. కాని తెలంగాణ వచ్చిన తర్వాత పదేళ్లు పాటు పచ్చగా వెలుగొందింది. కరువు లేదు. కష్టాలు లేవు. నీళ్లు లేవన్న భాదలు లేదు. కరంటు లేదన్న మాటే వినిపించలేదు. ఒకప్పుడు తెలంగాణలో రైతులు సాగుకు కూడా కరంటు బిల్లులు చెల్లించేవారు. అయినా కనీసం 7 గంటల కరంటు ఇచ్చిన సందర్భాలు లేవు. బిల్లులు ముక్కు పిండి వసూలు చేసేవారు. వ్యయసాయానికి కూడా మీటర్లు వుండేవి. రైతులు కరంటు బిల్లులు చెల్లించకపోతే కరంటు కట్ చేసేవాళ్లు. లేకుంటే విద్యుత్ శాఖ ఏకంగా కరంటు మీటర్లు కూడా జప్తు చేసుకునే వారు. రైతులు ఒక వేళ అక్రమంగా కరంటు వాడుకుంటే కేసులు నమోదు చేసి జైలు పాలు చేసేవారు. ఇంతటి దుర్మార్గమైన పరిస్థితులు వుండేవి. పైగా తెలంగాణ చెరువుల నీళ్లు వాడుకుంటే నీటి తీరువా బిల్లులు కూడా వసూలు చేసే వారు. అలా తెలంగాణ రైతులను సర్వం దోచేసేవారు. దాంతో కొన్ని వేల మంది రైతులు తెలంగాణలో బతకలేక, బొంబాయి, పూనా, షోలాపూర్ వంటి ప్రాంతాలకు వెళ్లి కూలీ పనులు చేసుకునే వారు. కాలం గడుపుకునే వారు. ఆనాడు ఉమ్మడి పాలనలో ఆంధ్రా నాయకులు, పాలకుల పెత్తనమే ఎక్కువ. కేవలం పదవుల్లో ఉత్సవ విగ్రహాలుగా మాత్రమే తెలంగాణ నాయకులు వుండేవారు. తెలంగాణలో ప్రాజెక్టుల నిర్మాణం సాధ్యమే కాదని తెలంగాణకు తీరని అన్యాయం చేశారు. దాంతో మలితరం కడుపు కాలని తెలంగాణ ప్రజలు తెలంగాణ సాధనే సమస్యల పరిష్కారానికి అంతిమ మార్గమనుకున్నారు. పద్నాలుగేళ్లపాటు నిరతంరం పోరటం చేశారు. అందులో తొలి అడుగు వేసిన కేసిఆర్‌తో కలిసి వచ్చేందుకు కూడా రాజకీయ పార్టీలు నానా కిరికిరిలు చేశాయి. కాని జనం కేసిఆర్‌ను నమ్మారు. ఉద్యమకారులు కలిసి సాగారు. సకల జనులు తెలంగాణ వస్తుందని నమ్మారు. మొత్తం మీద తెలంగాణ తెచ్చుకున్నారు. కేసీఆర్ సిఎం. అయ్యాక తెలంగాణ స్వపరిపాలన మొదలైంది. తెలంగాణకు మంచి రోజులు వచ్చాయి. ఇది కాదనే ధైర్యం ఎవరూ చేయలేరు. ఎందుకంటే ఆ ఫలాలు అనుభవించిన వారిలో అందరూ వున్నారు. తెలంగాణ వస్తే చిమ్మ చీకట్లే అని ఆనాటి ఉమ్మడి పాలకులు తెలంగాణ ప్రజలను భయపెట్టేవారు. కాని తెలంగాణ వచ్చిన ఆరు నెలల్లోనే తెలంగాణలో ఊహించని మార్పులు వచ్చాయి. ఇరవై నాలుగు గంటల కరంటు రావడం మొదలైంది. అసలు రోజులో రైతులకు ఐదారు గంటలు కరంటు వుంటే మహాఎక్కువ అనుకునేవారు. ఇక పల్లెల్లో ఇళ్లకు గంటో రెండు గంటలు వుంటే అదే మహాభాగ్యం అనకునేవారు. ఉదయం పూట రోజంతా కరంటు ఓ గంట కూడా సరిగ్గా వుండేది కాదు. రాత్రి పూట ఎప్పుడు వచ్చేదో, ఎప్పుడు పోయేదే తెలిసేది కాదు. అలా చీకట్లోనే కాలం గడిపిన తెలంగాణలో కరంటు వెలుగులు ప్రపంచానికి తన అస్థిత్వాన్ని చాటుకున్నారు. అదే ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణలో చిమ్మ చీకట్లు వుంటే, ఏపిలో మాత్రం కరంటు వెలుగులు వుండేవి. తెలంగాణ చెరువులు ఎండిపోయినా, కాలువల్లో నీళ్లు లేకపోయినా, గోదావరి, కృష్ణాలు నిరంతం పారినా చుక్క నీళ్లు తెలంగాణకు వచ్చేవి కాదు. ఏండా కాలంలో కూడా ఏపిలో కాలువల్లో నీళ్లు నిండుగానే పారేవి. అంత అసమానతల నడుమ తెచ్చుకున్న తెలంగాణలో ఆరు నెలల్లోనే తెలంగాణ చెరువుల్లోకి నీళ్లు రావడం మొదలయ్యాయి. అందులోనూ వేసవి కాలంలో వాగుల్లో నీళ్లు పారుతూ, గొలుసు కట్టు చెరువులు నిండుతూ నీళ్లు పారుతూ వుండేవి. ఒకనాడు కొన్ని దశాబ్దాల పాటు అడుగంటి పోయిన భూగర్భ జాలాలు మళ్లీ ఉప్పొంగాయి. పాడుబడిన బావుల్లోకి నీళ్లొచ్చాయి. ఎండిపోయిన బోరు బావులు ఎల్లబోశాయి. అటు కరంటు, ఇటు నీళ్లతో దశాబ్దాల తరబడి బీడు వారిన భూములకు సాగు కళ వచ్చింది. వ్యవసాయం పండుగలా సాగింది. ఊరు వదిలిపోయిన వాళ్లంతా మళ్లీ ఊళ్లకు వచ్చారు. కూలిపోయిన ఇండ్లను బాగు చేసుకున్నారు. పూడిపోయిన బావులన బాగు చేసుకోకపోయినా సాగుకు పనికొచ్చాయి.నిరంతరం బావులు నీళ్లు అందిస్తుండడంతో గజం జాగ కూడా వదలకుండా రైతులు సాగు చేసుకున్నారు. తెలంగాణలో బంగారు పంటలు పండించుకున్నారు. పదేళ్లలో తెలంగాణ సాగులో నెంబర్ వన్ అయ్యింది. ఒకనాడు అన్నమో రామచంద్రా అని ఏడ్చిన తెలంగాణ దేశానికే అన్నం పెట్టేంతగా మారిపోయింది. రైస్ బౌల్ ఆఫ్ ఇండియా కీర్తికెక్కింది. కాని ఇప్పుడు మళ్లీ తెలంగాణకు ఏమైంది. తెలంగాణ ఎందుకు ఎండిపోతోంది? రైతును ఎవరిని నిందించాలి? ఎల్‌నినో గండమని సరిపెట్టుకోవాలా? కోరికోరి కష్టం తెచ్చుకున్నామని కుమిలిపోవాలా? కుంగిపోవాలా? మార్పు కోరకున్నందుకు తమను తాము నిందించుకోవాలా? ప్రజలు కోరుకున్న పాలన సాగినప్పుడే జనం సంతోషంగా వుండేది. కాని జనంఅంతా బాగానే వున్నారు. అని పాలకులు అనుకుంటే ప్రజలకు కష్టాలు చుట్టు ముడుతాయి. ఆకలి కేకుల ఆక్రందనలు వినిపిస్తాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఏనాడు తెలంగాణలో క్రాప్ హాలిడే అని ప్రత్యేకంగా ప్రత్యేకంగా ప్రకటిచింది లేదు. ఎందుకంటే ఆ రోజులన్నీ అప్రకటిత క్రాప్ హాలిడే రోజులే. ఒక వేళ కాలమైనా సరే రైతు నమ్మకం లేని వ్యవసాయమే సాగించేవారు. ముందు మురిపించిన వానలు తర్వాత ఏడిపించిన కాలాలు ఉమ్మడి రాష్ట్రంలో అనేకం వున్నాయి. ఆనాడు ఎప్పుడూ తెలంగాణ అంటే ఎండిన బతుకే. కాని పదేళ్ల పాటు తెలంగాణ రైతు ఏనాడు ఎండిన పొలం చూడలేదు. నీళ్ల కోసం ఎదురు చూడలేదు. కరంటు కావాలని కోరిన రోజు వినిపించలేదు. మరి ఇప్పుడు ఎందుకు కరంటు కావాలని కోరే స్థితి వచ్చింది. పొలాలు ఎండుతున్నాయని ఎందుకు ఏడ్వాల్సిన దౌర్భాగ్యం దాపురించింది. ఇదంతా ఎల్‌నినో పాపమే అని చేతులు దులుపుకుంటే సరిపోతుందా? చేతులు కాలాకా అకులు పట్టుకుంటే గాయం మానిపోతుందా? గత ఏడాది కాలంగా ఎల్‌నినో వస్తుంది? అని ప్రపంచ పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తూనే వున్నారు. కాని పాలకులు ఏం చేశారు? బిఆర్ఎస్ మీద కోపం తప్ప రైతులకు నష్టం రావొద్దన్న ఆలోచన చేయలేదు. ఒక దశలో వానలు కురుస్తాయన్న నమ్మకం పాలకులు పెట్టుకున్నారు. కాని కాలం సహకరించలేదు. ఈసారి కూడా పంటలు పండితే అది మా ఘనతే అని చెప్పుకుందామని పాలకులు చూశారు. బిఆర్ఎస్ వల్ల తెలంగాణకు ఒరిగిందేమీ లేదని చాటి చెప్పాలనుకున్నారు. కాళ్లేశ్వరం వల్ల జరిగిన మేలు ఏమీ లేదని నిరూపించాలని చూశారు. కాని రెండేళ్లపాటు విస్తారంగా వానలు కురవడంతో పాలకులు చెప్పిన మాటలు తెలంగాణ ప్రజలు నమ్మారు. ఇప్పుడు నమ్మడానికి సిద్దంగా లేరు. కాళేశ్వరం కట్టిందే కరువు కాలంలో ఆదుకుంటుందన్న మాటలు ఆనాటి నుంచి బిఆర్ఎస్ గాని, కేసిఆర్ గాని చెప్పుకుంటూనే వస్తున్నారు. కాని పాలకులు కాళేశ్వరం కూలిపోతుందని చెబుతూ కాల యాపన చేస్తూ వచ్చారు. నింద బిఆర్ఎస్ మీద వేసి, నెపం కేంద్రం మీద వదిలేసి చేతులు కట్టుకొని కూర్చున్నారు. ఇప్పుడు ఎల్‌నినో రాకాసి భూతం తెలంగాణ మీద దాడి చేస్తోంది. ఓ వైపు రిజర్వాయర్లు నింపమంటే నింపలేదు. వున్న నీళ్లన్నీ కిందికి వదిలేశారు. ఎల్‌నినో ఇంత వేడి సెగలను కక్కుతుంటే కరువును నెత్తిమీద పెడుతుంటే ఏపిలో మాత్రం సాగు పచ్చగా, పొలాలు నిండుగా, రిజరాయర్లు కళకళలతో, కాలువల్లో నీళ్లు జలజలా పారుతున్నాయి. నీటి కటకట లేకుండా ఏపి దీమాగా వుంది. కాని తెలంగాణ ఎండుతోంది? కారణం ఎవరు???




మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

"నేటిధాత్రి" 22వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "22 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999



నిష్పక్షపాత వార్తల నిలయం

# నేటిధాత్రి ®

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

మంగళవారం 13-10-2026 పేజీలు : 08 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 173 రూ॥ 6.00






# రేవంత్ సర్కార్‌లో నమ్మకమైన వ్యూహకర్త..

## నయా 'ట్రబుల్ షూటర్' శ్రీధర్ బాబు!

### సీఎం రేవంత్ రెడ్డికి రైట్ హ్యాండ్

### పెట్టుబడుల వేటలో 'కీ'రోల్








- రేవంత్ నమ్మిన బంటు శ్రీధర్ బాబు!
- శాసనసభలో ప్రభుత్వానికి బలమైన రక్షణ కవచం
- దావోస్ టూ లండన్.. ముఖ్యమంత్రితో కలిసి పెట్టుబడుల వెల్లువ!
- అపార అనుభవంతో రేవంత్ క్యాబినెట్‌లో నంబర్-2 పాత్ర!
- పార్టీలకతీతంగా 'అజాతశత్రువు' శ్రీధర్ బాబు!
- హుందాతనానికి కేరాఫ్ అడ్రస్
- వివాదరహిత విద్యావంతుడు
- ఐదుసార్లు ఎమ్మెల్యే.. క్లీన్ ఇమేజ్‌తో మంథనికి ప్రాతినిధ్యం
- విమర్శలకు తావులేని 'రాజకీయ సంస్కారం'
- సభను నడిపించడంలో తిరుగులేని 'కన్సెన్సస్ బిల్డర్'
- తండ్రి వారసత్వం నుండి సొంత ముద్ర వరకు.. సుదీర్ఘ ప్రస్థానం!

హైదరాబాద్, నేటిధాత్రి: తెలంగాణ సమాచార సాంకేతిక (ఐటీ), పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పారదర్శకమైన, ప్రజానుకూలమైన పరిపాలనతో పాటు రాష్ట్రాన్ని సాంకేతిక రంగంలో ముందంజలో ఉం చేందుకు విశేష కృషి చేస్తున్నారు. పౌర సేవలను సులభతరం చేయడం మరియు సరికొత్త సాం కేతిక ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో ఆయన ఇటీవల చేపట్టిన రెండు ముఖ్యమైన విజయవంతమైన కార్యక్రమాలు ఇక్కడ ఉ న్నాయి. సాధారణ ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలు లేదా సేవా కేంద్రాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, పాలనను నేరుగా ప్రజల చెంతకు చేర్చే దిశగా మంత్రి శ్రీధర్ బాబు ఒక చారిత్రాత్మక కార్యక్రమాన్ని ప్రారంభించారు. హైదరాబాద్‌లోని ఎంపిక చేసిన ప్రాంతాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా 'మీ-సేవ డోర్ డెలివరీ' సేవలను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. పౌరులు 1100 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా లేదా మీ-సేవ పోర్టల్ ద్వారా స్లాట్ బుక్ చేసుకుంటే, ప్రత్యేక శిక్షణ పొందిన ఏజెంట్లు నేరుగా ఇంటికే వస్తారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఆదాయ, కుల, నివాస సర్టిఫికెట్లు మరియు ఆధార్ నమోదు/మార్పులు వంటి అనేక కీలక పౌర సేవలను ఇంటి వద్దే పొందే వీలు కల్పించారు. ఈ నిర్ణయం ముఖ్యంగా వఅద్ధులకు, వికలాంగులకు ఎంతో ఉపశమనాన్ని ఇస్తోంది. రాష్ట్రంలో ఐటీ రంగ విస్తరణ కేవలం పెద్ద కంపెనీలకే పరిమితం కాకుండా, చిన్న మరియు మధ్యతరహా ఐటీ సంస్థలు(ఎంఎస్ఎంఈలు), స్టార్టప్‌లకు అండగా నిలిచేలా మంత్రి సరికొత్త వ్యూహాలను అమలు చేస్తున్నారు. రాబోయే రోజుల్లో యువతకు ఉపాధి అవకాశాలు పెంచేలా ఫ్యూచర్ సిటీలో ప్రత్యేక షేర్డ్ ఆఫీస్ స్పేస్ సెంటర్‌ను మరియు గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లను (జీఈసీ) ప్రోత్సహిస్తున్నారు. కఅత్రిమ మేధ (ఏఐ) సాంకేతికతకు హైదరాబాద్‌ను ఇన్నోవేషన్ క్యాపిటల్‌గా మార్చాలనే సంకల్పంతో ఫ్యూచర్ సిటీలో ఒక ఏఐ సిటీతో పాటు, ప్రత్యేక ఏఐ స్కూల్ మరియు క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ ఆఫ్ ఎ క్సలెన్స్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ప్రతిభావంతులైన యువతకు పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా శిక్షణ ఇచ్చేందుకు మైక్రోసాఫ్ట్, డెల్ వంటి అంతర్జాతీయ టెక్ దిగ్గజాలతో ఒప్పందాలు కుదుర్చుకుంటూ స్కిల్స్ యూనివర్సిటీ ద్వారా నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారు. మంత్రి శ్రీధర్ బాబు అనుసరిస్తున్న ఇటువంటి సంస్కరణలు మరియు పారిశ్రామిక స్నేహపూర్వక విధానాలు తెలంగాణను పెట్టుబడుల ప్రధాన వేదికగా నిలబెడుతూ, యువతకు ఉపాధి కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి.

## ఇంటివద్దకే మీసేవ

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ వినూత్న సేవలను సెప్టెంబర్ 23, 2026న హైదరాబాద్‌లోని బాగ్ లింగంపల్లి ఆర్టీసీ కళ్యాణ మండపంలో అధికారికంగా ప్రారంభించారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలు, మీ-సేవ కేంద్రాల చుట్టూ తిరిగే అవసరం లేకుం డా డిజిటల్ గవర్నెన్స్‌ను వారి గడప వద్దకే చేర్చడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం. ఈ విధానం ద్వారా ప్రస్తుతానికి జనన, మరణ ధృవీకరణ పత్రాలు, ఆదాయ, కుల, నివాస సర్టిఫికెట్లు (ధఅవీకరణ పత్రాలు), ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్ (ఈసీ) కాపీలు, ఐజీఆర్ఎస్ (ఐజీఆర్ఎస్) రిజిస్ట్రేషన్లు (రిజిస్ట్రేషన్ సేవలు), ఆధార్ కార్డు సేవలు (నమోదు/మార్పులు) మరియు పోలీస్ శాఖకు సంబంధించిన కొన్ని రకాల ధఅవీకరణలు (ఇతర సేవలు) వంటి కీలక సేవలను ఇంటివద్దనుంచే పొందవచ్చు. పౌరులు చాలా సులభంగా 3 దశల్లో ఈ సేవలను ఉపయోగించుకోవచ్చు. విని యోగదారులు 1100 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి గానీ, లేదా అధికారిక మీసేవ పోర్టల్ ద్వారా తమకు అనుకూలమైన రోజు మరియు సమయాన్ని (టైం స్లాట్) బుక్ చేసుకోవాలి. స్లాట్ కన్ఫర్మ్ అయిన తర్వాత దరఖాస్తుదారుడి మొబైల్ నంబర్‌కు నిర్ధారణ సందేశం (వెరిఫికేషన్ మెసేజ్) వస్తుంది. మీరు ఎంచుకున్న సమయానికి ప్రత్యేక శిక్షణ పొందిన మీసేవ ప్రతినిధి బయోమెట్రిక్ పరికరాలతో నేరుగా మీ ఇంటికి వస్తారు. వారు మీ దరఖాస్తును స్వీకరించి, అవసరమైన పత్రాలను అక్కడే ప్రాసెస్ చేస్తారు. ఆ తర్వాత సర్టిఫికెట్లు మీ ఇంటికే డెలివరీ చేయబడతాయి. మొదటి విడతగా పైలెట్? ప్రాజెక్టు కింద ఈ సేవలను హైదరాబాద్‌లోని ఎంపిక చేసిన క్వార్ ప్రాంతాలలో ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. శిక్షణ ఈ సేవల నిర్వహణ కోసం మొదటి విడతలో 70 మందికి పైగా మీసేవ ఏజెంట్లు, విలేజ్ లెవల్ ఎంటర్‌ప్రెన్యూర్స్‌కు ప్రభుత్వం ప్రత్యేక శిక్షణ ఇచ్చింది. హైదరాబాద్‌లో వచ్చే ప్రజా స్పందన, అనుభవాలను పరిశీలించిన అ నంతరం త్వరలోనే ఈ సేవలను తెలంగాణవ్యాప్తంగా అన్ని పట్టణాలు, గ్రామాలకు విస్తరించనున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు ప్రకటించారు. ఈ పథకం ముఖ్యంగా వఅద్ధులకు, దివ్యాంగులకు, గ ర్భిణులకు మరియు సమయం లేని ఉద్యోగులకు ఎంతో ప్రయోజనకరంగా మారనుంది.

## ఐటీ/సాఫ్ట్ వేర్‌లకు ఊతం

తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు రాష్ట్రాన్ని ప్రపంచ సాంకేతిక పటంలో అగ్రగామిగా నిలిపేందుకు అత్యంత ప్రతిష్టాత్మకంగా 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తున్నారు. హైదరాబాద్ నగర భవిష్యత్తును మార్చేలా, ముఖ్యంగా ఐటీ రంగానికి మరియు స్టార్టప్‌లకు సరికొత్త ఊతం ఇచ్చేందుకు ఆయన నేతఅత్వంలో సిద్ధం చేసిన సమగ్ర ప్రణాళికల వివరాలీవిధంగా వున్నాయి. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టులో అత్యంత కీలకమైన అంశం భారతదేశంలోనే మొట్టమొదటి కఅత్రిమ మేధ (ఏఐ) హబ్‌ను ఏర్పాటు చేయడం. వ్యవసాయం, వైద్యం, విద్య, రవాణా రంగాలలో ఏఐ సాంకేతికతను అభివృద్ధి చేసేలా అంతర్జాతీయ ప్రమాణాలతో 'ఏఐ సిటీ' ని నిర్మిస్తున్నారు. ఏఐ సిటీ శాశ్వత భవనాలు పూర్తయ్యేలోపు, స్టార్టప్‌లు మరియు ఐటీ కంపెనీలు తమ కార్యకలాపాలను తక్షణమే ప్రారంభించేలా శంషాబాద్ వరల్డ్ ట్రేడ్ సెంటర్ లో 2 లక్షల చదరపు అడుగుల తాత్కాలిక స్థలాన్ని మంత్రి శ్రీధర్ బాబు అందుబాటులోకి తెచ్చారు. తెలంగాణ స్టార్టప్‌లను అంతర్జాతీయ స్థాయికి చేర్చేందుకు మరియు ప్రపంచ టెక్ దిగ్గజాలను ఆకర్షించేందుకు మంత్రి వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు. ఫ్యూచర్ సిటీని తెలంగాణ గ్లోబల్ గ్రోత్ హబ్‌గా మార్చేలా ప్రణాళికలు రూపొందించారు. నెక్స్ట్ జనరేషన్ స్టార్టప్‌ల కోసం మెరుగైన మౌలికసదుపాయాలు మరియు సబ్సిడీలను కల్పిస్తున్నారు. గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లను (జీసీసీ) హైదరాబాద్‌కు తీసుకురావడం ద్వారా స్థానిక స్టార్టప్‌లకు అంతర్జాతీయ కంపెనీలతో కలిసి పనిచేసే సువర్ణావకాశాన్ని మంత్రి కల్పిస్తున్నారు. స్టార్టప్‌లకు మరియు ఐటీ పరిశ్రమలకు అవసరమైన క్లౌడ్ మౌలిక సదుపాయాలను పెంచడంపై మంత్రి ప్రత్యేక దఅష్టి పెట్టారు. తెలంగాణను డిజిటల్ మౌలిక సదుపాయాల హబ్‌గా మార్చేందుకు 2029 నాటికి 5 గిగావాట్ల హైపర్‌స్కేల్ డేటా సెంటర్ల సామర్థ్యాన్ని సాధించాలని మంత్రి శ్రీధర్ బాబు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇటీవల మైక్రో సాఫ్ట్ కు చెందిన 'ఇండియా సౌత్ సెంట్రల్ డేటాసెంటర్ రీజియన్' సేవలను మంత్రి ప్రారం భించారు. ఇందులో 300 మెగావాట్లు ఇప్పటికే అందుబాటులోకి రాగా, మరో 2 గిగావాట్ల సామర్థ్యం అభివృద్ధి దశలో ఉంది. కేవలం సాంకేతికతను అందించడమే కాకుండా, పరిశ్రమలకు అవసరమైన మానవ వనరులను ఇక్కడే తయారు చేసేందుకు మంత్రి ప్రత్యేక చొరవ తీసుకు న్నారు. ఫ్యూచర్ సిటీలోనే ఈ స్కిల్స్ యూనివర్సిటీ శాశ్వత క్యాంపస్ నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. దీని ద్వారా ప్రతిటాటా, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ సంస్థల భాగస్వామ్యంతో ఏటా వేలాది మంది యువతకు ఏఐ, డేటా సైన్స్, ఎలక్ట్రానిక్స్ వంటి అత్యాధునిక రంగాలలో శిక్షణ ఇచ్చి, స్టార్టప్‌లకు నైపుణ్యం కలిగిన సిబ్బంది కొరత లేకుండా చూస్తున్నారు. భారతదేశ అంతరిక్ష సాంకేతిక రంగానికి తెలంగాణను కేరాఫ్ అడ్రస్‌గా మార్చేందుకు ఫ్యూచర్ సిటీ పరిసర ప్రాంతాల్లో ఒక ప్రత్యేక 'స్పేస్ సిటీ' ని ఏర్పాటు చేసే యోచనలో ఉన్నట్లు మంత్రి శ్రీధర్ బాబు ప్రకటించారు. ఇది అంతరిక్ష రంగంలో వస్తున్న సరికొత్త స్టార్టప్‌లకు మరియు రీసెర్చ్ సంస్థలకు దేశంలోనే అతిపెద్ద వేదిక కానుంది. మంత్రి శ్రీధర్ బాబు నేతఅత్వంలోని ఐటీ శాఖ సుమారు 15 బిలియన్ డాలర్ల (దాదాపు ?1.25 లక్షల కోట్లు) మెగా ప్రాజెక్టులతో (మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్, ఏఐ సిటీ) హైదరాబాద్‌ను రాబోయే పదేళ్లలో సరికొత్త గ్లోబల్ నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతోంది.

## ఏఐ సిటీ

తెలంగాణ ప్రభుత్వం ముచ్చర్ల పరిధిలో నిర్మిస్తున్న 'భారత్ ఫ్యూచర్ సిటీ'లో అత్యంత ప్రతిష్టాత్మకమైన విభాగం 'ఏఐ సిటీ'. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నేతఅత్వంలో ఈ ప్రాజెక్ట్ ద్వారా యువతకు ఉపాధి కల్పించడమే కాకుండా, రాష్ట్రాన్ని ప్రపంచ సాంకేతిక కేంద్రంగా మార్చేందుకు పక్కా ప్రణాళికలు సిద్ధమయ్యాయి. హైదరాబాద్‌కు సమీపంలో 200 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రత్యేక ఏఐ సిటీని నిర్మిస్తున్నారు. ఫ్యూచర్ సిటీలో సుమారు 70 వేల కోట్ల రూపాయల అంచనాతో 1 గిగావాట్ (1,000 మెగావాట్ల) కంప్యూటింగ్ సామర్థ్యం గల అత్యాధునిక ఏఐ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నారు. భారీ ఏఐ మోడల్స్ రన్ చేయడానికి ఇది దేశంలోనేఅతిపెద్ద కేంద్రంగా నిలవనుంది. శాశ్వత భవనాల నిర్మాణం పూర్తయ్యే వరకు కంపెనీలు వేచి చూడకుండా, శంషాబాద్‌లోని వరల్డ్ ట్రేడ్ సెంటర్ లో 2 లక్షల చదరపు అడుగుల స్థలాన్ని మంత్రి శ్రీధర్ బాబు అందుబాటులోకి తెచ్చారు. ఇక్కడ ఇప్పటికే స్టార్టప్‌లు తమ కార్యకలాపాలు ప్రారంభించాయి. అంతర్జాతీయ విశ్వవిద్యాలయాల భాగస్వామ్యంతో ప్రత్యేక ఏఐ స్కూల్, క్వాంటం కంప్యూటింగ్ సెంటర్ మరియు ఇన్నోవేషన్ లాబ్‌లను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నారు.

## యువతకు లభించే ఉద్యోగావకాశాలు

మంత్రి శ్రీధర్ బాబు ప్రణాళికల ప్రకారం, సాంప్రదాయ ఐటీ సేవల కంటే భిన్నంగా అత్యాధునిక టెక్నాలజీ రంగాలలో ఉద్యోగాల సృష్టి జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం కొత్త జీసీసీ (జీసీసీ) పాలసీని తీసుకువస్తోంది. దీని ద్వారా మరో 100 కొత్త గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లను హైదరాబాద్‌కు తీసుకురావాలని మంత్రి లక్ష్యంగా పెట్టుకున్నారు. దీని ద్వారా 1 లక్ష ప్రత్యక్ష మరియు 3 లక్షల పరోక్ష ఉద్యోగాలు లభిస్తాయి. భారీ ఏఐ డేటా సెంటర్ల ఏర్పాటు ద్వారా మొదటి దశలోనేసుమారు 4,000 నుండి 7,000 వరకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఏఐ అండ్ మెషిన్ లె ర్నింగ్ ఇంజనీర్లు డేటా సైంటిస్టులు మరియు డేటా అనలిస్టులు క్లౌడ్ ఆర్కిటెక్ట్స్ మరియు సైబర్ సెక్యూరిటీ నిపుణులుఏఐ మోడల్ ట్రైనర్స్ మరియు ప్రాంప్ట్ ఇంజనీర్లకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి. కంపెనీలు వచ్చినా స్థానిక యువతకు నైపుణ్యం లేకపోతే ఉద్యోగాలు రావనే ఉద్దేశంతో మంత్రి శ్రీధర్ బాబు సరికొత్త శిక్షణా కార్యక్రమాలను ప్రారంభించారు. తెలంగాణ యువతను అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టేందుకు ప్రభుత్వం రెండు లక్షల మంది యువతకు ఆర్టిఫిషియల్‌ఇంటెలిజెన్స్ (ఏఐ) లో ప్రత్యేక శిక్షణ ఇస్తోంది. ఇందుకోసం సింగపూర్ వంటి అంతర్జాతీయ దేశాల ప్రతినిధులతో మరియు గ్లోబల్ టెక్ కంపెనీలతో మంత్రి ఒప్పందాలు చేసుకున్నారు. ఫ్యూచర్ సిటీలో నిర్మిస్తున్న ఈ యూనివర్సిటీ ద్వారా పరిశ్రమల అవసరాలకు తగ్గట్టుగా కోర్సులను డిజైన్ చేశారు. టాటా, మైక్రోసాఫ్ట్ లాంటి సంస్థలు నేరుగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చి క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ ద్వారా ఉద్యోగాల్లోకి తీసుకోనున్నాయి. ప్రస్తుతం ఐటీ రంగంలో ఉన్న ఉద్యోగులు కూడా ఏఐ వల్ల ఉద్యోగాలు కోల్పోకుండా ఉండేందుకు, వారి నైపుణ్యాలను మెరుగుపరిచే బాధ్యతను కూడా ఐటీ శాఖ కార్పొరేట్ భాగస్వాములతో కలిసి చేపడుతోంది. మొత్తంగా, మంత్రి శ్రీధర్ బాబు దార్శనికతతో కూడిన ప్రణాళికలు కేవలం ఐటీ భవనాల నిర్మాణానికే పరిమితం కాకుండా, రాబోయే తరాల యువతకు స్థానికంగానే 'హై-వాల్యూ' టెక్నాలజీ ఉద్యోగాలను అందించే లా అడుగులు వేస్తున్నాయి.









# నేటిధాత్రి®

22ND ANNIVERSARY

తెలుగు వార్త పత్రిక

మంగళవారం 13-10-2026 పేజీలు : 08 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 173 రూ॥ 6.00








# ఓటమి భయంతోనే 'సర్' అమలు!

**●ఓటర్ల తొలగింపుపై మోదీ సర్కారును నిలదీసిన రేవంత్‌రెడ్డి**

**●జనాభా పెరుగుతుంటే ఓట్లు ఎలా తగ్గుతాయి?**

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
ఎన్నికల్లో ఓటమి భయంతోనే కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) చేపడుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఓటర్ల జాబితా నుంచి పేర్ల తొలగింపుపై కేంద్ర ఎన్నికల సంఘం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సోమవారం ఢిల్లీలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ఆయన మాట్లాడారు. బీజేపీకి అనుకూలంగా లేని ఓటర్లను లక్ష్యంగా చేసుకుని పేర్లు తొలగిస్తున్నారని ఆరోపించారు.

**ఓట్లు ఎలా తగ్గుతున్నాయి?**

2014లో 81 కోట్ల ఓట్లు, 2019లో 91 కోట్ల ఓట్లు, 2023లో 97 కోట్ల ఓట్లు ఉన్నాయని పేర్కొన్న రేవంత్‌రెడ్డి.. జనాభా పెరుగుతున్నప్పుడు ఓటర్ల సంఖ్య ఎలా తగ్గుతుందని ప్రశ్నించారు. ఇప్పటికే 13 కోట్ల ఓట్లు తొలగించారని ఆరోపించారు. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు.

**ఏఐతో ఓట్ల తొలగింపు!**

కృత్రిమ మేధ సాయంతో బీజేపీ వ్యతిరేక ఓటర్ల పేర్లు తొలగిస్తున్నారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. మోదీకి వ్యతిరేకంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టే యువత ఓట్లనూ తొలగిస్తున్నారని విమర్శించారు. ఓటు హక్కు కోల్పోతే ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మతాలు, ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టిస్తూ ఓటర్లను విభజిస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును కాపాడేందుకు ప్రతిపక్షాలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

# కరువు కాంగ్రెస్ పాపం.. రైతులకు శాపం!

**●నీళ్లున్నా మోటార్లు నడపరు.. కరెంటున్నా కోతలే!**

**●రైతులను భయపెడుతున్నారు.. భరోసా ఇవ్వడం లేదు: హరీశ్‌రావు**



హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్రంలో కరువు పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంపై ముందస్తు హెచ్చరికలు ఉన్నా ప్రభుత్వం పట్టించుకోలేదని బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. రైతులకు భరోసా కల్పించడంలో, సాగునీరు అందించడంలో, విద్యుత్ సరఫరాను మెరుగుపరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

**రైతులతో చిన్నపిల్లల ఆటలా?**

రైతులతో ముఖ్యమంత్రి వీడియో సమావేశం నిర్వహిస్తారని చెప్పి పలుమార్లు వాయిదా వేయడం ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని హరీశ్‌రావు అన్నారు. రైతులను ఉదయం 11 గంటలకు రైతు వేదికలకు రావాలని పిలిచి, ముఖ్యమంత్రి సమావేశంపై పలుమార్లు సందేశాలు పంపి, చివరకు కార్యక్రమాన్ని రద్దు చేశారని విమర్శించారు. ఇంత తీవ్రమైన వ్యవసాయ సంక్షోభంపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు సరికాదన్నారు. కేబినెట్ సమావేశం నిర్వహించి స్పష్టమైన నిర్ణయాలు తీసుకోలేని పరిస్థితి నెలకొందని మండిపడ్డారు. ఎల్‌నినో ప్రభావంపై గత తొమ్మిది నెలలుగా శాస్త్రవేత్తలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలు హెచ్చరిస్తున్నా ముందస్తు చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. పంటలు వేయొద్దంటూ పరోక్షంగా సూచనలు చేయడం కాకుండా, రైతులు, వ్యవసాయ కూలీలకు ప్రత్యామ్నాయ ఉపాధి చూపాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టులు, విదేశీ పర్యటనలకు సమయం కేటాయించే ప్రభుత్వానికి రైతులకు భరోసా కల్పించడానికి సమయం లేదా అని ప్రశ్నించారు.

**బొగ్గు కొరతకు ఎల్‌నినో కారణమా?**

రాష్ట్రంలో విద్యుత్ కోతలకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని హరీశ్‌రావు ఆరోపించారు. బొగ్గు కొరత, విద్యుత్ సరఫరా సమస్యలకు ఎల్‌నినోను కారణంగా చూపడం సరికాదన్నారు. నైనీ బొగ్గు గనిలో ఉత్పత్తి అయ్యే బొగ్గును ముందుగానే సమీకరించి నిల్వలు ఏర్పాటు చేసుకోవాల్సిందని పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాలు ముందస్తుగా విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు చేసుకుంటే, తెలంగాణ ప్రభుత్వం ఎందుకు అప్రమత్తం కాలేదని ప్రశ్నించారు.

రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఆరు నుంచి ఏడు గంటల విద్యుత్ కూడా సక్రమంగా అందడం లేదని, దీంతో చేతికొచ్చిన పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. పొలాల్లో ఉండాల్సిన రైతులు విద్యుత్ ఉపకేంద్రాల వద్ద ఆందోళనలు చేసే పరిస్థితి వచ్చిందని విమర్శించారు.

**నీళ్లున్నా మోటార్లు నడపరా?**

దేవాదుల, కన్నెపల్లి పంప్‌హౌస్, పాలమూరు ప్రాజెక్టుల నిర్వహణలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. సమ్మక్క సాగర్ వద్ద నీటి ప్రవాహం ఉన్నప్పటికీ దేవాదుల మోటార్లను పూర్తిస్థాయిలో నడపడం లేదన్నారు. మోటార్లను పదేపదే ఆన్ చేసి నిలిపివేయడం వల్ల వాటి పనితీరుపై ప్రభావం పడుతుందని చెప్పినా పట్టించుకోవడం లేదని విమర్శించారు. దేవాదులలో మోటార్ల బేరింగులు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు.



కల్వకుర్తిలో ఐదు మోటార్లను నిరంతరం నడిపితే పాలమూరు ప్రాంతంలోని విస్తారమైన భూములకు సాగునీరు అందించే అవకాశం ఉందన్నారు. ప్రాజెక్టుల పనులను సకాలంలో పూర్తి చేసి ఉంటే పాలమూరు ప్రాజెక్టులో 50 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉండేదని

08లో

# రేవంత్‌పై రాహుల్‌కు ఫిర్యాదు చేస్తా!

**●రేడియల్ రోడ్ల టెండర్లపై కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ధ్వజం**

**●రూ.600 కోట్లు తక్కువకు బిడ్ వేసినా సుశీ ఇన్‌ఫ్రాకు ఇవ్వలేదని ఆరోపణ**



హైదరాబాద్, నేటిధాత్రి:
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. రేవంత్ ప్రభుత్వ తీరుపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి ఫిర్యాదు చేస్తానని రాజగోపాల్‌రెడ్డి ప్రకటించారు. రేడియల్ రోడ్ల నిర్మాణ పనుల టెండర్ల కేటాయింపులో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. తనకు చెందిన సుశీ ఇన్‌ఫ్రా సంస్థ తక్కువ ధరకు బిడ్ వేసినా కాంట్రాక్టు ఇవ్వలేదని విమర్శించారు. ఈ వ్యవహారంపై న్యాయస్థానాన్ని ఆశ్రయించినట్లు తెలిపారు.

**రూ.600 కోట్లు ఆదా అయ్యేవి**

రేడియల్ రోడ్ల పనుల కోసం తమ సంస్థ ఇతర సంస్థల కంటే రూ.600 కోట్లు తక్కువకు బిడ్ వేసిందని రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. అయినప్పటికీ నాగార్జున కన్‌స్ట్రక్షన్స్, బీవీఎస్ఆర్, జీకేసీ సంస్థలకు కాంట్రాక్టులు కేటాయించారని ఆరోపించారు. తమ సంస్థకు పనులు అప్పగించి ఉంటే ప్రభుత్వ ఖజానాకు రూ.600 కోట్లు ఆదా అయ్యేవని అన్నారు. ప్రజాధనాన్ని ఆదా చేసే బదులు, అధిక ధరలకు పనులు అప్పగించడంపై అనుమానాలు వ్యక్తం చేశారు.

**టెండర్ వేయొద్దని ఫోన్ చేశారట!**

రేవంత్‌రెడ్డి కార్యాలయం నుంచి తమకు ఫోన్ చేసి టెండర్ వేయవద్దని చెప్పారని రాజగోపాల్‌రెడ్డి ఆరోపించారు. టెండర్ ప్రక్రియలో సంతకం లేదనే కారణంతో తమ సంస్థ బిడ్‌ను తిరస్కరించారని పేర్కొన్నారు. సంబంధిత సంతకాన్ని వెంటనే సమర్పించినప్పటికీ టెండర్‌ను తిరస్కరించారని ఆరోపించారు. తమ సంస్థకు కాంట్రాక్టు దక్కకుండా ఉద్దేశపూర్వకంగా వ్యవహరించారని విమర్శించారు.

**న్యాయస్థానాన్ని ఆశ్రయించిన ఎమ్మెల్యే**

టెండర్ తిరస్కరణపై వెంటనే న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసినట్లు రాజగోపాల్‌రెడ్డి వెల్లడించారు. ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీని నియమించుకున్నారని తెలిపారు. ఈ వ్యవహారంపై న్యాయపోరాటం కొనసాగిస్తానని, అవసరమైతే సుప్రీంకోర్టును కూడా ఆశ్రయిస్తానని పేర్కొన్నట్లు వార్తా కథనాలు వెల్లడించాయి.

**ముదురుతున్న విభేదాలు**

రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై రాజగోపాల్‌రెడ్డి గతంలోనూ అసంతృప్తి వ్యక్తం చేయగా, తాజాగా రేడియల్ రోడ్ల టెండర్ల అంశం వివాదాన్ని మరింత తీవ్రం చేసింది. ప్రభుత్వంలో జరుగుతున్న పరిణామాలు, కాంట్రాక్టుల కేటాయింపులపై పార్టీ అధిష్ఠానానికి ఫిర్యాదు చేస్తానన్న ఆయన వ్యాఖ్యలు కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. అయితే టెండర్ల కేటాయింపులో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలు, ప్రభుత్వ కార్యాలయం నుంచి ఫోన్ చేసిన అంశాలపై స్వతంత్ర నిర్ధారణ అవసరం.

# ఫసల్ బీమా అమలు చేయాల్సిందే!

**–రేవంత్ సర్కారుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు హెచ్చరిక**



**–అమలు చేయకుంటే రాష్ట్రవ్యాప్త పోరాటం**

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను అమలు చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. పంటల బీమా పథకాన్ని అమలు చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.

**రైతులపై ప్రేమ ఇదేనా?**

రైతులు ఇబ్బందులు పడుతుంటే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు ప్రత్యేక విమానాల్లో ఢిల్లీకి వెళ్లడం ఏమిటని రాంచందర్‌రావు ప్రశ్నించారు. రైతులకు భరోసా కల్పించాల్సిన సమయంలో రాజకీయ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వడం సరికాదన్నారు. తెలంగాణ రైతులకు పంటల బీమా అందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

**మోదీతో అభివృద్ధి జరిగిందని వ్యాఖ్య**

2014కు ముందు దేశంలో అనేక కుంభకోణాలు జరిగాయని, ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో దళారీ వ్యవస్థను తగ్గించి నేరుగా లబ్ధిదారులకు ప్రయోజనాలు అందిస్తున్నారని రాంచందర్‌రావు పేర్కొన్నారు. రహదారులు, రైల్వేలు, విమానయాన రంగాల్లో అభివృద్ధి జరిగిందని, తెలంగాణకు కేంద్రం పెద్ద ఎత్తున నిధులు కేటాయించిందని తెలిపారు. రాష్ట్రంలో 41 రైల్వే స్టేషన్లను ఆధునికీకరిస్తున్నట్లు చెప్పారు.

**ఓటర్ల తొలగింపుపై సవాల్**

ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించారన్న ఆరోపణలపై మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు రాంచందర్‌రావు తెలిపారు. ఓట్లు తొలగించారని చెబుతున్న వారిలో పది మందిని ఎన్నికల సంఘం కార్యాలయానికి తీసుకురావాలని కోరారు. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌తో బీజేపీకి సంబంధం ఏమిటని ప్రశ్నించారు.

**ఆరు గ్యారంటీలు అమలు చేయాలి**

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేసే వరకు రాహుల్‌గాంధీ తెలంగాణ పర్యటనను అడ్డుకుంటామని రాంచందర్‌రావు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాల సమస్య పెరుగుతోందని ఆరోపిస్తూ, నషా ముక్త్ భారత్ కార్యక్రమాన్ని తెలంగాణ నుంచే ప్రారంభించాలని సూచించారు. రాబోయే ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో ఓటమి భయంతోనే కాంగ్రెస్ నిరసనలు చేపడుతోందని విమర్శించారు. నిరసనకారులపై దాడులు జరగలేదని స్పష్టం చేశారు.

# ఫార్ములా ఈ కార్ రేసు కేసులో కేటీఆర్ డిశ్చార్జి పిటిషన్



**●చార్జిషీట్ నుంచి పేరు తొలగించాలని నాంపల్లి ఏసీబీ కోర్టులో దరఖాస్తు**

**●నవంబరులో విచారణ జరిగే అవకాశం**

హైదరాబాద్, నేటిధాత్రి:
ఫార్ములా ఈ కార్ రేసు కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిశ్చార్జి పిటిషన్ దాఖలు చేశారు. సోమవారం నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో ఈ పిటిషన్ సమర్పించారు. అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దాఖలు చేసిన చార్జిషీట్ నుంచి తన పేరును తొలగించాలని, నిందితుల జాబితా నుంచి తప్పించాలని కోరారు.

**చార్జిషీట్‌లో ఏ1గా కేటీఆర్**

ఫార్ములా ఈ కార్ రేసు వ్యవహారంలో ఏసీబీ అధికారులు కేటీఆర్‌ను ఏ1 నిందితుడిగా పేర్కొంటూ చార్జిషీట్ దాఖలు చేశారు. ఈ చార్జిషీట్‌ను న్యాయస్థానం ఇప్పటికే పరిగణనలోకి తీసుకుంది. ఈ కేసుకు సంబంధించి కేటీఆర్ గతంలో రెండుసార్లు కోర్టు విచారణకు హాజరయ్యారు.

**నవంబరులో విచారణ?**

తాజాగా కేటీఆర్ దాఖలు చేసిన డిశ్చార్జి పిటిషన్‌పై నాంపల్లి ఏసీబీ కోర్టు నవంబరులో విచారణ చేపట్టే అవకాశం ఉన్నట్లు సమాచారం. పిటిషన్‌పై విచారణ అనంతరం న్యాయస్థానం తీసుకునే నిర్ణయం కీలకం కానుంది.

# మోదీ సర్కారుపై ఓటు చోరీ ఆరోపణలు!

**●ఎస్ఐఆర్‌తో అర్హులైన ఓటర్ల తొలగింపు: కాంగ్రెస్ నేతలు**

**●సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించే వరకు పోరాటం: మహేశ్ గౌడ్**



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ ద్వారా అర్హులైన ఓటర్లను జాబితా నుంచి తొలగిస్తున్నారంటూ కాంగ్రెస్ నేతలు కేంద్ర ఎన్నికల సంఘంపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే పిలుపు మేరకు ఇండియా కూటమి ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో తెలంగాణ మంత్రులు, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును పరిరక్షించాలనే డిమాండ్‌తో ఆందోళన చేపట్టారు. అవసరమైతే సుప్రీంకోర్టు వరకు మార్చ్ నిర్వహించేందుకు ప్రయత్నిస్తామని కాంగ్రెస్ నేతలు ప్రకటించారు.

**అర్హులైన ఓటర్లను తొలగించారు: శ్రీధర్‌బాబు**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎస్ఐఆర్ ప్రక్రియను ఉపయోగించుకొని ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తోందని తెలంగాణ మంత్రి శ్రీధర్‌బాబు ఆరోపించారు. అర్హులైన ఓటర్లను జాబితా నుంచి తొలగించారని, బీజేపీ ప్రభుత్వం ఓటు చోరీకి పాల్పడుతోందని విమర్శించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటోందని, ఎన్నికల నిర్వహణలో పక్షపాత ధోరణి ప్రదర్శిస్తోందని మండిపడ్డారు. ఎస్ఐఆర్ ప్రక్రియను రద్దు చేయాలని రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పిలుపునిచ్చారని తెలిపారు. ప్రజాస్వామ్య గొంతును వినిపించేందుకే రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే పిలుపుతో ఢిల్లీకి వచ్చామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు.

**దొంగదారిన అధికారంలోకి రావాలనే ప్రయత్నం: వాకిటి శ్రీహరి**

బీజేపీ ప్రభుత్వం ఓటు చోరీకి పాల్పడుతోందని తెలంగాణ మంత్రి వాకిటి శ్రీహరి ఆరోపించారు. సామాన్యుడి ఓటు హక్కును కాపాడేందుకు తాము పోరాటం చేస్తున్నామని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా ఓట్లను తొలగించి, ఆయా రాష్ట్రాల్లో అధికారంలోకి రావాలని మోదీ సర్కారు ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఇప్పటికే అనేక రకాల చోరీలు జరిగాయని ఆరోపించిన ఆయన.. ఇప్పుడు ఓట్ల చోరీకి పాల్పడుతున్నారని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరగాలంటే ప్రతి అర్హుడి ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందన్నారు. ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే పిలుపు మేరకు ఢిల్లీకి వచ్చి నిరసనలో పాల్గొంటున్నామని తెలిపారు.

**సీఈసీని తొలగించే వరకు ఆందోళన: మహేశ్ గౌడ్**

కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించే వరకు తమ ఆందోళన కొనసాగుతుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. మోదీ, అమిత్ షాలు ఎస్ఐఆర్ ప్రక్రియను ఉపయోగించుకొని ఎన్నికల్లో విజయం సాధించారని ఆరోపించారు. అధికారంలో శాశ్వతంగా కొనసాగాలనే ఉద్దేశంతో ఎన్నికల ప్రక్రియలో అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలు పెద్దఎత్తున నిరసన తెలుపుతున్నా కేంద్ర ప్రభుత్వం స్పందించడం లేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లాల పార్టీ అధ్యక్షులు ఢిల్లీకి వచ్చి పోరాటం చేస్తున్నారని తెలిపారు. తమ నిరసనను మరింత ఉధృతం చేస్తామని, సుప్రీంకోర్టు వరకు మార్చ్ నిర్వహించేందుకు ప్రయత్నిస్తామని పేర్కొన్నారు.

**ఓటు తొలగించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం: చామల**

ప్రజాస్వామ్యంలో అర్హులైన పౌరుల ఓటు హక్కును తొలగించడం తప్పని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తూ అక్రమాలకుపాల్పడుతున్నారని ఆరోపించారు. బీజేపీ కార్యకర్తలను ఎన్నికల కమిషనర్లుగా నియమించి కేంద్ర ఎన్నికల సంఘంలో కూర్చోబెట్టారని విమర్శించారు. దశాబ్దాల పాటు అధికారంలో కొనసాగాలనే ఉద్దేశంతోనే బీజేపీ ఇటువంటి చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో అర్హులైన ఓటర్లకు అన్యాయం జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ, అర్హులైన ఓటర్ల పేర్ల తొలగింపుపై కాంగ్రెస్ నేతలు లేవనెత్తిన అభ్యంతరాల నేపథ్యంలో ఢిల్లీలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల సంఘం నిర్ణయాలు, ఓటర్ల జాబితాలో మార్పుల పై కాంగ్రెస్ నేతలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండగా, ఈ ఆరోపణలపై ఎన్నికల సంఘం వైఖరి, సంబంధిత అధికారిక వివరాలు కూడా కీలకంగా మారాయి.

# బాధ్యతాయుతంగా పోరాడటం నేర్చుకోవాలి

**ఇండియా కూటమికి ఎంపీ ఈటల రాజేందర్ హితవు**

**ఆధారాలతో ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించాలి**



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
ఓటర్ల జాబితా సవరణపై ఆరోపణలు చేస్తున్న ఇండియా కూటమి నేతలు బాధ్యతాయుతంగా పోరాడటం నేర్చుకోవాలని బీజేపీ మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు. ఎన్నికల సంఘం నుంచి ముందుగా అపాయింట్‌మెంట్ తీసుకుని, తమ ఆరోపణలకు సంబంధించిన ఆధారాలను సమర్పించాలని అన్నారు. సుప్రీంకోర్టు వైపు చేపట్టిన మార్చ్, ఆందోళనలతో ఢిల్లీ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సోమవారం ఢిల్లీలో మీడియాతో ఆయన మాట్లాడారు.

**ఆధారాలతో నిరూపించాలి**

ఓటర్ల జాబితాలో పేర్ల తొలగింపుపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను ప్రస్తావిస్తూ.. ఎన్నికల సంఘాన్ని కలిసి ఆధారాలు అందించాలని ఈటల రాజేందర్ అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆరోపణలు చేయడం కంటే వాటిని ఆధారాలతో నిరూపించడం ముఖ్యమని అభిప్రాయపడ్డారు.

**బిహార్ ఫలితాల నుంచి గుణపాఠం**

బిహార్‌లో ఓట్ల చోరీ జరిగిందని ఇండియా కూటమి నేతలు ఆరోపించారని, అయితే ఎన్నికల ఫలితాల నుంచి వారు గుణపాఠం నేర్చుకోవాలని ఈటల వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రక్రియపై అనుమానాలుంటే నిరసనలతో పాటు చట్టబద్ధమైన మార్గాల్లోనూ వాటిని లేవనెత్తాలని సూచించారు.

**ప్రజలకు ఇబ్బందులు కలిగించొద్దు**

రాజకీయ నిరసనల కారణంగా సాధారణ ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఈటల రాజేందర్ అన్నారు. ఎన్నికల సంఘంపై ఆరోపణలు చేసేవారు సంబంధిత ఆధారాలను అధికారుల ముందు ఉంచాలని, ప్రజలకు అసౌకర్యం కలిగించే ఆందోళనల కంటే బాధ్యతాయుతమైన పద్ధతుల్లో తమ వాదనలను వినిపించాలని హితవు పలికారు.



# A trusted strategist in the Revanth government... the new 'troubleshooter,' Sridhar Babu!

- CM Revanth Reddy's right-hand man
- Playing a key role in attracting investments
- Revanth's trusted lieutenant—Sridhar Babu!



- A strong shield of defense for the government in the Legislative Assembly
- From Davos to London... driving a wave of investments alongside the Chief Minister!
- Holding the 'Number 2' role in Revanth's cabinet, backed by vast experience!
- Sridhar Babu: A leader with no enemies, respected across party lines!
- The embodiment of dignity and grace
- An educated leader with an unblemished record
- A five-time MLA representing Manthani with a clean image
- Exemplifying political decorum beyond reproach
- An unrivaled 'consensus builder' in conducting House proceedings
- A long journey—from his father's legacy to carving his own distinct mark!




**NetiDhathri , Hyderabad :** Duddilla Sridhar Babu, Telangana's Minister for Information Technology (IT) and Industries, is making significant efforts to ensure transparent, people-friendly governance while positioning the state at the forefront of the technology sector. Here are two significant and successful initiatives recently undertaken by him to streamline citizen services and promote cutting-edge technological innovations. Minister Sridhar Babu launched a historic initiative to bring governance directly to the people, eliminating the need for the general public to make repeated visits to government offices or service centers. He formally inaugurated the 'Mee-Seva Door Delivery' service as a pilot project in select areas of Hyderabad. Citizens can book a slot via the toll-free number 1100 or the Mee-Seva portal, after which specially trained agents visit their homes to provide services. This initiative enables citizens to access key services—such as birth and death certificates, income, caste, and residence certificates, as well as Aadhaar enrollment and updates—right at their doorstep. This move offers immense relief, particularly to the elderly and persons with disabilities. The Minister is implementing innovative strategies to ensure that the expansion of the IT sector in the state is not limited to large corporations but also supports small and medium-sized IT enterprises (MSMEs) and startups. Initiatives are underway to promote dedicated shared office spaces and Global Capability Centers (GCCs) within 'Future City,' aiming to boost employment opportunities for the youth in the near future. With the vision of transforming Hyderabad into an innovation capital for Artificial Intelligence (AI), plans have been finalized to establish an AI City, a dedicated AI school, and a Quantum Computing Center of Excellence in Future City. Priority is being given to skill development through a dedicated Skills University, alongside partnerships with global tech giants like Microsoft and Dell to train talented youth in alignment with industry requirements. The reforms and industry-friendly policies adopted by Minister Sridhar Babu are positioning Telangana as a premier investment destination and playing a pivotal role in generating employment for the youth.

**Mee-Seva at Your Doorstep**

State IT and Industries Minister Duddilla Sridhar Babu officially launched these innovative services on September 23, 2026, at the RTC Kalyana Mandapam in Bagh Lingampally, Hyderabad. The primary objective of this scheme is to bring digital governance to the citizens' doorsteps, eliminating the need for them to make repeated visits to government offices or Mee-Seva centers. Through this system, key services—such as birth and death certificates; income, caste, and residence certificates; Encumbrance Certificate (EC) copies; IGRS registration services; Aadhaar card services (enrollment/updates); and specific police department verifications—can currently be availed from the comfort of one's home. Citizens can easily access these services in three simple steps. Users need to book a convenient date and time slot either by calling the toll-free number 1100 or via the official Mee-Seva portal. Once the slot is confirmed, a confirmation message is sent to the applicant's mobile number. At the scheduled time, a specially trained Mee-Seva representative will visit your home directly, equipped with biometric devices. They accept your application and process the necessary documents on the spot; subsequently, the certificates are delivered directly to your home. As a first phase, these services have been launched on a pilot basis in select areas of Hyderabad. To manage these services, the government provided special training to over 70 'MeeSeva' agents and Village Level Entrepreneurs in the initial phase. Minister Sridhar Babu announced that, following an assessment of the public response and experiences in Hyderabad, these services would soon be expanded to all towns and villages across Telangana. This scheme is set to be highly beneficial, particularly for the elderly, persons with disabilities, pregnant women, and working professionals with limited time.

**Boost to IT/Software Sectors**

Telangana's Minister for IT and Industries, Duddilla Sridhar Babu, is spearheading the ambitious 'Future City' project to position the state at the forefront of the global technology map. Comprehensive plans have been formulated under his leadership to transform Hyderabad's future and provide a significant boost to the IT sector and startups; the details are as follows. A pivotal component of the Future City project is the establishment of India's first Artificial Intelligence (AI) hub. An 'AI City' meeting international standards is being constructed to foster AI technology development across the agriculture, healthcare, education, and transportation sectors. Pending the completion of the permanent AI City structures, Minister Sridhar Babu has made 200,000 square feet of temporary space available at the Shamshabad World Trade Center, enabling startups and IT companies to commence operations immediately. The Minister is taking strategic steps to elevate Telangana's startups to an international level and attract global tech giants. Plans have been formulated to transform 'Future City' into a global growth hub for Telangana. Enhanced infrastructure and subsidies are being provided for next-generation startups. By bringing Global Capability Centers (GCCs) to Hyderabad, the Minister is creating excellent opportunities for local startups to collaborate with international companies. He has placed special emphasis on expanding the cloud infrastructure required by startups and the IT industry. Minister Sridhar Babu aims to achieve a hyperscale data center capacity of 5 gigawatts by 2029, thereby transforming Telangana into a digital infrastructure hub. Recently, the Minister inaugurated the services of Microsoft's 'India South Central Data Center Region.' Of this, 300 MW is already operational, while another 2 GW of capacity is under development. Beyond merely providing technology, the Minister has taken a special initiative to develop the necessary human resources for industries right here; the permanent campus for the Skills University is being rapidly constructed within Future City itself. Through partnerships with corporate giants like Tata and Microsoft, the initiative aims to train thousands of youths annually in cutting-edge fields such as AI, data science, and electronics, thereby ensuring that startups do not face a shortage of skilled personnel. Minister Sridhar Babu announced plans to establish a dedicated 'Space City' in the vicinity of Future City, aiming to make Telangana a key hub for India's space technology sector. This facility is set to become the country's largest platform for emerging space-sector startups and research organizations. Under the leadership of Minister Sridhar Babu, the IT Department is systematically working to transform Hyderabad into a premier global city over the next decade through mega-projects worth approximately $15 billion (nearly ¹ 1.25 lakh crore), including the Metro expansion, Regional Ring Road, and AI City.

**AI City**

'AI City' is a prestigious component of the 'Bharat Future City' project being developed by the Telangana government in the Mucherla area. Under the leadership of IT and Industries Minister Duddilla Sridhar Babu, concrete plans have been formulated not only to create employment opportunities for the youth through this project but also to transform the state into a global technology hub. This dedicated AI City is being constructed on a 200-acre site near Hyderabad. A state-of-the-art AI data center with a computing capacity of 1 Gigawatt (1,000 Megawatts)—estimated to cost around ¹ 70,000 crore—is being established within Future City. It is set to become the country's largest center for running massive AI models. To ensure companies do not have to wait for the completion of permanent structures, Minister Sridhar Babu has made 200,000 square feet of space available at the World Trade Center in Shamshabad; startups have already commenced operations there. Additionally, a dedicated AI school, a quantum computing center, and innovation labs are being established here in partnership with international universities.

**Job Opportunities for Youth**

According to Minister Sridhar Babu's plans, jobs are being created in cutting-edge technology sectors, distinct from traditional IT services. The state government is also introducing a new GCC (Global Capability Center) policy. The Minister aims to bring another 100 new Global Capability Centers to Hyderabad through this initiative, which is expected to generate 100,000 direct and 300,000 indirect jobs. The establishment of large-scale AI data centers will create approximately 4,000 to 7,000 employment opportunities in the initial phase alone. Job opportunities will be available for AI and machine learning engineers, data scientists, data analysts, cloud architects, cybersecurity experts, AI model trainers, and prompt engineers. Recognizing that the arrival of companies alone does not guarantee employment if local youth lack the necessary skills, Minister Sridhar Babu has launched innovative training programs. To ensure the youth of Telangana can compete at a global level, the government is providing specialized training in Artificial Intelligence (AI) to 200,000 young people. To this end, the Minister has entered into agreements with representatives from international nations like Singapore and with global technology companies. Courses have been designed to meet industry requirements at the university being built in 'Future City.' Companies such as Tata and Microsoft will directly train students and recruit them through campus placements. The IT Department, in collaboration with corporate partners, is also undertaking the responsibility of upskilling current IT employees to ensure they do not lose their jobs due to AI. Overall, Minister Sridhar Babu's visionary plans go beyond the mere construction of IT buildings; they are paving the way to provide 'high-value' technology jobs locally for future generations of youth.

**An Educated Leader with a Clean Image**

Duddilla Sridhar Babu, the Minister for IT and Industries in Telangana, is one of the Congress party's most senior, educated, and controversy-free top leaders. Elected five times as an MLA from the Manthani constituency in Peddapalli district, he has held key ministerial portfolios in both the government of the erstwhile Andhra Pradesh and the current Telangana state government. Sridhar Babu was born on May 30, 1969. His father, Duddilla Sripada Rao, was a prominent Congress leader who served as the Speaker of the Legislative Assembly of the undivided Andhra Pradesh (1990–1994). He completed his LL.B. from Delhi University and a postgraduate degree in Political Science from the University of Hyderabad. During his student days, he excelled as a cricketer representing Nizam College. Following his father Sripada Rao's assassination by Naxalites in 1999, Sridhar Babu entered active politics to carry forward his family's political legacy. He contested the 1999 Assembly elections from the Manthani constituency and won as an MLA for the first time at the young age of 29. Thanks to his strong bond with the people of Manthani, he has been elected to the Legislative Assembly five times. During his first term (1999–2004) as an MLA, he served in the opposition and fought for public issues. In his second term (2004–2009), during Rajasekhara Reddy's tenure, he won a second term with a massive majority and served as the Government Whip in the Assembly. In his third term (2009–2014), he won from Manthani for the third consecutive time and joined the state cabinet for the first time. In his fourth term (2018–2023)—following the formation of Telangana—he achieved a resounding victory from Manthani in 2018, despite the Congress party facing a difficult situation, and emerged as a key voice for the party in the Assembly. In his fifth term (2023–present), he won as an MLA for the fifth time with a majority of over 31,000 votes in the December 2023 elections and secured a key position in the current Revanth Reddy cabinet.

He has successfully managed various key portfolios across both the undivided Andhra Pradesh and Telangana states. He served as the Minister for Higher Education (2009–2010) in YSR's cabinet; during this period, he facilitated the establishment of a JNTU Engineering College in his constituency, Manthani, thereby making technical education accessible to the youth of the backward region. As the Minister for Civil Supplies (2010–2014) in the Kiran Kumar Reddy government, he introduced significant reforms to the ration distribution system. Currently, he serves as the Minister for Information Technology (IT), Electronics & Communications, and Industries & Commerce in Telangana. He is playing a pivotal role in transforming Hyderabad into an international AI capital and in the development of the 'Future City.' Sridhar Babu enjoys significant recognition not only at the state level but also at the national level within the Congress high command. He served for a long tenure as the President of the Karimnagar District Congress Committee (DCC) and held the position of Vice President of the Telangana Pradesh Congress Committee (TPCC). Appointed as an AICC Secretary, he worked strategically to ensure the party's victory during the Karnataka elections, serving as the in-charge for the Kalyana Karnataka region. His wife, Shailaja Ramaiyar, is a senior IAS officer belonging to the Telangana cadre; the couple has a son and a daughter. Known for his intellect and gentle demeanor, Sridhar Babu has cultivated a distinct, clean image in politics.

**A Close Associate of Revanth**

Minister Duddilla Sridhar Babu plays a pivotal role in the current Telangana government and the Congress party as a trusted strategist and a very close associate of Chief Minister Enumula Revanth Reddy. Key aspects of the strong political and administrative bond between the two include the following: Whenever the government or Chief Minister Revanth Reddy faces a political challenge, Sridhar Babu consistently stands at the forefront, acting as a protective shield. For instance, when the opposition attempted to stir up controversy over certain political remarks made by CM Revanth Reddy, Sridhar Babu held a press conference to clearly explain the underlying intent behind those comments and effectively rebut the opposition's criticism. He is always at the forefront of communicating key decisions—whether taken by the party or the government—effectively to the public. Sridhar Babu is a highly trusted partner to CM Revanth Reddy in the effort to attract international investments to Telangana. He has accompanied the Chief Minister at every step, from the World Economic Forum in Davos to tours of London and the United States. He leverages his intellect and experience to assist CM Revanth Reddy in finalizing agreements during discussions with CEOs of major global corporations. Sridhar Babu possesses extensive experience, having been elected as an MLA five times. Given his past experience as the Minister for Legislative Affairs in the erstwhile Andhra Pradesh, Revanth Reddy entrusted him with the same responsibility in the current Telangana Assembly. Whenever the opposition devises strategies to target the government or Chief Minister Revanth Reddy in the Assembly, Sridhar Babu—well-versed in legislative rules and regulations—stands firmly by the government, conducting proceedings with great dignity and competence. The significance Sridhar Babu holds in Revanth Reddy's cabinet is evident from the portfolios assigned to him: 1. Information Technology (IT), 2. Electronics & Communications, 3. Industries and Commerce, 4. Legislative-Affairs. Entrusting him with these four departments—which drive the state's economy and future development—is a testament to the immense trust Revanth Reddy places in him. Sridhar Babu plays an excellent role as a coordinator between the government and the party. Recently, Minister Sridhar Babu himself stated that there is outstanding political and administrative coordination between Chief Minister Revanth Reddy and TPCC President Mahesh Kumar Goud. He stated that their goal is to bring the Congress party back to power under Revanth Reddy's leadership by aligning the government's vision with the party's organizational efforts. Having a leader like Sridhar Babu—who possesses both a clean image and seniority—by his side has also become a major asset for CM Revanth Reddy in the administration of the government.

**A Gentle and Amiable Leader**

Duddilla Sridhar Babu has earned a reputation in Telangana politics as a man of gentle nature, dignity, and a controversy-free personality—someone who has no enemies across party lines. Known for his balanced approach in handling legislative affairs, he commands special respect even from the opposition. His dignified and respectful conduct toward leaders of all parties yields significant political goodwill for him. In today's political climate, often marked by intense divisions and personal attacks, his distinctive style has won him widespread appreciation. His dignified demeanor while conducting the House proceedings serves as a major asset to the government. When the opposition stages protests in the Assembly, Sridhar Babu Responds logically and courteously based on rules and regulations, without losing his temper. His image as a consensus-builder—capable of ensuring smooth proceedings without offending opposition leaders—helps the government navigate Assembly sessions without hurdles while garnering positive public perception. Whenever other leaders within the party or government make harsh or controversial remarks against the opposition, Sridhar Babu steps in to defuse the situation and restore order. Thanks to his cordial relations with leaders across all parties, even the opposition respects his words. This dignified demeanor helps reduce political tensions and fosters a positive public perception of the government. As the Minister for IT and Industries, his approach—rising above partisan politics—instills great confidence in the industrial sector. Investors and entrepreneurs seek a stable, controversy-free environment; by avoiding unnecessary political squabbles and focusing solely on state development, the 'Future City' initiative, and AI projects, Sridhar Babu has attracted greater interest from international organizations. This same dignified conduct has served as a tremendous asset in his own constituency. In Manthani, he secures votes not only from traditional Congress supporters but also from sympathizers of other parties who admire his personality. A major strength of his political career is that, despite serving five terms as an MLA and multiple stints as a minister, he remains untainted by allegations of corruption or vindictive politics. His humble, intellectual approach has earned him high regard from the Congress high command and Chief Minister Revanth Reddy. Even Revanth Reddy seeks Sridhar Babu's advice when faced with complex issues. All in all, the 'political culture' practiced by Duddilla Sridhar Babu elevates him beyond the role of a mere party leader to a position of high standing in Telangana politics, consistently earning him political capital.

# కెసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం

▶▶మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణ రెడ్డి...





**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలల్లో భాగంగా నేడు మూడవ రోజు జిల్లా కోర్టు నందు అడ్వకెట్స్ ను జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులను, అనంతరం మెడికల్ కాలేజీ నందు మెడికల్ కాలేజీ స్టాఫ్ విద్యార్థులను మర్యాదపూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్చం అందించి, స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఈ సందర్భంగా జిల్లా అడ్వకెట్స్ బార్ అసోసియేషన్ తరుపున కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కేసీఆర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏర్పాటై పది సంవత్సరాలు పూర్తిచేసుకుని 11వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా జిల్లా ఏర్పాటు చేసి, జిల్లా అభివృద్ధికి రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ చేసిన కృషిని గుర్తుచేసుకుంటూ వారికీ కృతజ్ఞతలు తెలిపారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంగా ఏర్పడటం ఈ ప్రాంత చరిత్రలో కీలక మైలురాయి అని పేర్కొన్నారు. ఒకప్పుడు మారుమూల ప్రాంతంగా ఉన్న భూపాలపల్లిని జిల్లా కేంద్రంగా మార్చడం ద్వారా పరిపాలనా సౌకర్యాలు ప్రజలకు చేరువయ్యాయని తెలిపారు. జిల్లా ఏర్పాటుతో ఒక్క కలెక్టర్, ఒక్క ఐపీఎస్, జిల్లా జడ్జి, అధికారులు స్థానికంగానే అందుబాటులో ఉండటంతో పాటు, సమీకృత జిల్లా కలెక్టరేట్ సముదాయం నిర్మాణం వల్ల వివిధ ప్రభుత్వ కార్యాలయాల సేవలు ఒకే ప్రాంగణంలో అందుతున్నాయని వివరించారు. గతంలో ఇతర ప్రభుత్వ కార్యాలయాల కోసం సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, ప్రస్తుతం ప్రజలకు పరిపాలనా సేవలు మరింత సులభంగా అందుతున్నాయని పేర్కొన్నారు. భూపాలపల్లిలో మెడికల్ కాలేజీ ఏర్పాటు, ఆసుపత్రి నిర్మాణం, విద్యా సదుపాయాల అభివృద్ధి ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయన్నారు. జిల్లా కేంద్రం ఏర్పాటుతో స్థానికంగా న్యాయవాదులకు ఉపాధి అవకాశాలు పెరిగాయని, గతంలో కోర్టు పనుల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితులతో పోలిస్తే ప్రస్తుతం ప్రజలకు సౌకర్యాలు మెరుగుపడ్డాయని తెలిపారు. భూపాలపల్లి జిల్లా అభివృద్ధికి పునాది వేసిన కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలియజేయడం మన బాధ్యత అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని, కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం పురోగతి సాధించాలని ఆకాంక్షించారు. జిల్లా దశాబ్ది ఉత్సవాల సందర్భంగా భూపాలపల్లి ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా, ప్రస్తుత ప్రభుత్వం గత మూడేళ్లలో అభివృద్ధి విషయంలో ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదని, ప్రచారానికి ప్రాధాన్యత ఇవ్వడం కంటే ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. మిగిలిన కాలంలోనైనా భూపాలపల్లి జిల్లాలో అభివృద్ధి పనులను వేగవంతం చేసి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని కోరారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియగా కొనసాగాలని, భూపాలపల్లి జిల్లా మరింత ప్రగతి సాధించేలా పాలకులు కృషి చేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గుండాల మండల ప్రధాన సమస్యల్ని పరిష్కరించాలి

▶▶ఉమ్మడి జిల్లా ప్రజా ప్రతినిధులకు సమస్యల్ని పోస్ట్ కార్డు ద్వారా తెలియజేసిన నవ చైతన్య యూత్ ....



**గుండాల, నేటిధాత్రి:** గుండాల మండల ప్రధాన సమస్యల్ని పరిష్కరించాలి మండల కేంద్రంలో ప్రజాదర్బార్ ఏర్పాటు చేయాలి అయ్యా పూర్తి ఏజెన్సీ మండలమైన గుండాల మండలలో అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా గుండాల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్లు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. వెంటనే ఇద్దరు డాక్టర్లను కేటాయించాలి పోస్టుమార్టం మార్చురీ లేక ఇల్లందు వెళ్ళవలసి వస్తున్నది ఇల్లందు వెళ్లి వచ్చేసరికి మృతదేహాలు డికంపోస్ అవుతున్నాయి వెంటనే పోస్టుమార్టం మార్చురీ కేటాయించాలి. డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయాలి సబ్ సెంటర్లలో సరిపడ మందులు అందుబాటులో ఉంచాలి చెట్టుపల్లి, కాచనపల్లిలో వెటర్నరీ సబ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి మండలం ఏర్పడి దశాబ్దాలు గడుస్తున్న మండల కేంద్రంలో బస్టాండ్ లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రోజుకు సుమారు వివిధ ప్రాంతాలకు వేయి మంది ప్రయాణికులు ప్రయాణం కొనసాగిస్తున్నారు గుండాల నుండి వయా అనంతోగు మీదుగా కొత్తగూడెంకు బస్సు సౌకర్యం కల్పిస్తే ప్రయాణికుల ఇబ్బందులు తప్పుతాయి గుండాల నుండి హనుమకొండ వయా ములుగు మీదుగా ఎక్స్ప్రెస్ కేటాయించడం ద్వారా రాష్ట్ర రాజధానికి కనెక్టివిటీ పెరుగుతుంది మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలి. గుండాల మండలంలో 1500కు పైచిలుకు గ్రాడ్యుయేట్లు ఉన్న లైబ్రరీ లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. లైబ్రరీ మంజూరు చేయవలసిందిగా ప్రార్థన టిటిడబ్ల్యూఆర్ జెఎస్ లో హెచ్ఈసి గ్రూపును ఏర్పాటు చేయాలి ప్రభుత్వ జూనియర్ కాలేజ్ కు ప్రహరీ గోడ మంజూరు చేయాలి. ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేయాలి అసంపూర్తిగా ఉన్న అమ్మ ఆదర్శ పాఠశాలలను పూర్తి చేయాలి చిన్న వెంకటాపురం లోని మల్లెల గుంపులో స్కూల్ ను మంజూరు చేయాలి గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి వల్ల రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. రైతు పట్టా లో పూర్తిస్థాయిలో సర్వే నంబర్లు నమోదు కాలేదు కొన్ని రెవెన్యూ పాత పట్టాలకు కొత్త పట్టా పుస్తకాలు రాలేదు కొన్ని భూములు కాస్తులో ఒకరు పట్టాలో ఇంకొక రైతులు ఉన్నారు. వారి సమస్యల్ని పరిష్కరించాలి అనేక పోడు భూములు పూర్తిస్థాయిలో పట్టాలు కాలేదు దరఖాస్తు చేసిన భూముల్లో కొంత భూమి వరకే పట్టా మంజూరు అయింది పూర్తిస్థాయిలో పట్టాలు మంజూరు చేయాలి అనేక దశాబ్దాలు గిరిజనులతో పాటు సహజీవనం చేస్తున్న దళితులకు భూమిపై హక్కులు లేకపోవడం వల్ల రైతుబంధు రైతు బీమా రాక ఇబ్బందులకు గురవుతున్నారు. కనీసం ఎరువులు కూడా తీసుకోలేకపోతున్నారు. వారి సమస్యలను పరిష్కరించాలి చింతపండు గ్రేడింగ్ సెంటర్ ను అందుబాటులోకి తీసుకురావాలి వ్యవసాయ మార్కెట్ ను అందుబాటులోకి తీసుకొచ్చి వ్యవసాయ శాఖ ద్వారా రైతుల పంటలను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చెశారు. ఈ కార్యక్రమంలో ఆజాద్, వినయ్, ముఖేష్, సంతోష్, వినయ్, శోభన్, ప్రతాప్, రోషన్, రవివర్మ రాజేష్, చరణ్, దుష్యంత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవినీతిపై విచారణ చేపట్టాలి

▶▶సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ చైర్మన్ డా.చంటి ముదిరాజ్....

▶▶ఆర్టీఐ చట్టం అమలుతో పారదర్శకత పెంచాలి...



**హైదరాబాద్, నేటిధాత్రి:** తెలంగాణలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అవినీతి ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, అక్రమాలు నిర్ధారణ అయితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ చైర్మన్ డా.చంటి ముదిరాజ్ డిమాండ్ చేశారు. కమిటీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎ.శ్రీకాంత్ రెడ్డితో కలిసి ప్రజారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ డా.బి.రవీందర్ నాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆసుపత్రుల్లో నిధుల వినియోగం, మందుల కొనుగోళ్లు, రోగుల నుంచి అక్రమ వసూళ్ల ఆరోపణలపై విచారణ చేపట్టాలని, ఆర్టీఐ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. అనంతరం డా.రవీందర్ నాయక్‌ను శాలువాతో సత్కరించి జ్ఞాపిక అందజేశారు.

# మోదంపల్లిలో ఘనంగా గ్యార్మీ షరీఫ్ వేడుకలు

▶▶గౌసే అజం దస్తగీర్ 24వ వార్షిక గంధోత్సవం...



**బాలానగర్, నేటిధాత్రి:** బాలానగర్ మండలంలోని మోదంపల్లి గేటు వద్ద గౌసే అజం దస్తగీర్ 24వ వార్షిక గంధోత్సవ వేడుకలను సోమవారం ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వేడుకలకు వివిధ ప్రాంతాల నుంచి కుల, మతాలకు అతీతంగా భక్తులు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో మొదంపల్లి సర్పంచ్ శివ, మహమ్మద్ సమద్ చిస్తీ, మహమ్మద్ సాదిక్, మహమ్మద్ జహంగీర్, డీసీసీ మైనార్టీ విభాగం మహబూబ్‌నగర్ జిల్లా చైర్మన్ మహమ్మద్ ఫయాజ్, జడ్చర్ల నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షుడు నయీమ్ ఖాన్, పాషా, బాలానగర్ మైనార్టీ నాయకులు రఫీక్, అతీక్, అంజద్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి పొదుపుపై ప్రత్యేక దృష్టి సారించాలి

▶▶రబీలో వరికి బదులు తక్కువ నీటితో పండే పంటలు సాగు చేయాలి...

▶▶ఎల్‌నినో ప్రభావంతో 315 మండలాల్లో లోటు వర్షపాతం...

▶▶రైతులకు సూచించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క....



**మంచిర్యాల, నేటిధాత్రి:** ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో లోటు వర్షపాతం నమోదవుతున్న నేపథ్యంలో నీటి వనరుల వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు. నీటిని పొదుపుగా వినియోగించడంతో పాటు, రానున్న వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. సోమవారం హైదరాబాద్ నుంచి వ్యవసాయ, సహకార, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా అన్ని జిల్లాల్లోని రైతు వేదికల ద్వారా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా 315 మండలాల్లో లోటు వర్షపాతం నమోదైనందున నీటి వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రబీ సీజన్‌లో రైతులు అధిక నీరు అవసరమయ్యే వరి సాగుకు బదులుగా బిందు సేద్యం ద్వారా ఆయిల్‌పామ్, కూరగాయలు వంటి తక్కువ నీటితో పండే పంటల సాగుపై దృష్టి సారించాలని తెలిపారు. జలసిరి కార్యక్రమంలో భాగంగా ఇంకుడు గుంతలు, నీటి కుంటలు, ఊట కుంటలు, పంట కుంటల నిర్మాణ పనులు చేపట్టి నీటి వనరులను సంరక్షించాలని పేర్కొన్నారు. వ్యవసాయానికి విద్యుత్ సరఫరా విషయంలో ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని, భూగర్భ జల శాఖ అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయి నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. వచ్చే వర్షాకాలం నాటికి నీటి వనరుల పరిరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టాలని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.



▶▶ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన.... హాజీపూర్ మండలం గుడిపేటలోని రైతు వేదిక నుంచి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా పశువైద్య శాఖ అధికారి, మండల ప్రత్యేక అధికారి యాకూబ్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా ఉద్యానవన అధికారి అనిత తదితరులు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎల్‌నినో ప్రభావం, లోటు వర్షపాతం, నీటి లభ్యతపై రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు, ఆయిల్‌పామ్, పందిరి సాగు వంటి పంటల వైపు రైతులను ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రసార మాధ్యమాలు, కళాజాత బృందాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని, సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో రైతులకు నీటి పొదుపు, ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 5 అర్జీల స్వీకరణ



▶▶గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు, భూసేకరణపై సమీక్ష...

**పరకాల, నేటిధాత్రి:** పరకాల రెవెన్యూ డివిజనల్ అధికారి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి ఐదు అర్జీలను స్వీకరించారు. సంబంధిత శాఖల అధికారులు అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆర్డీఓ ఆదేశించారు. అనంతరం గ్రీన్‌ఫీల్డ్ హైవే పనుల పురోగతి, భూసేకరణ, నష్టపరిహారం చెల్లింపులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న అంశాలను సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో పరకాల ఏసీపీ, సర్కిల్ ఇన్‌స్పెక్టర్, పరకాల, శాయంపేట తహసీల్దార్లు, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్ఏఐ)అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలోవ్యక్తి మృతి.

ఎస్సై పోచంపల్లి సతీష్...

**చిట్యాల, నేటిధాత్రి:** చిట్యాలమండల పరిధిలోని గిద్దెముత్తారం గ్రామానికి చెందిన పంగ శ్రీనివాస్ (48) రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు చిట్యాల ఎస్సై పోచంపల్లి సతీష్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గిద్దెముత్తారం గ్రామానికి చెందిన పంగ భాగ్య, ఆమె భర్త శ్రీనివాస్ తమ పిల్లల చదువుల నిమిత్తం భూపాలపల్లిలో నివాసముంటూ కూలీ పనులు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో తేది 11-10-2026 రోజున స్వగ్రామమైన గిద్దెముత్తారంలోని తమ ఇంటి వద్దకు వచ్చిన గ్యాస్ సిలిండర్ తెచ్చుకునేందుకు శ్రీనివాస్ తన మోటార్ సైకిల్ (ఏపీ 29 బీడీ 3973) పై సాయంత్రం 6:30 గంటలకు బయలుదేరారు. రాత్రి 8:00 గంటల ప్రాంతంలో గిద్దెముత్తారం తండా అవతల గల ఇప్ప చెట్టు వద్దకు చేరుకోగానే, ఎదురుగా వచ్చిన ఒక పెద్ద వాహనం లైట్ల వెలుగు కళ్ళపై పడటంతో ఒక్కసారిగా బ్రేక్ వేశారు. దీంతో బండి స్కిడ్ అయి కింద పడిపోవడంతో శ్రీనివాస్‌కు తల భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న బంధువులు వెంటనే ఆయనను భూపాలపల్లిలోని 100 పడకల ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తేది 12-10-2026 తెల్లవారి జామున 12:30 గంటల ప్రాంతంలో శ్రీనివాస్ మృతి చెందారు. మృతుడి భార్య పంగ భాగ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు చిట్యాల ఎస్సై పోచంపల్లి సతీష్ వెల్లడించారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించనున్నట్లు తెలిపారు.

# తోటి విలేకరికి అండగా ప్రెస్ క్లబ్ సభ్యులు..



▶▶అనారోగ్యం తో ఉన్న విలేకరి కి ఆర్థిక సహాయం...

**మెట్‌పల్లి, నేటిధాత్రి:** అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తోటి విలేఖరికి మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా సభ్యులు అండగ నిలిచారు. ఆ విలేఖరికి తమ వంతుగా ఆర్థిక సహాయం అందజేశారు.. మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా ఉపాధ్యక్షుడు జంగం విజయ్ అనారోగ్యం తో నిజామాబాద్ లోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ప్రెస్ క్లబ్ సభ్యులు సోమవారం ఆసుపత్రికి వెళ్లి విజయ్ ఆరోగ్య పరిస్థితి పై వైద్యులతో మాట్లాడి తెలుసుకొని ఆయన కుటుంబ సభ్యులకు 20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు భూరం సంజీవ్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్, గౌరవ సలహాదారు దాసం కిషన్, ఉపాధ్యక్షుడు మహ్మద్ అఫ్రోజ్, మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్ లు పాల్గొన్నారు.

# నెక్కొండ ఎస్సైగా జలగం శ్రవణ్ కుమార్



**నెక్కొండ, నేటిధాత్రి:** నెక్కొండ పోలీస్‌స్టేషన్ నూతన ఎస్సైగా జలగం శ్రవణ్ కుమార్ సోమవారంబాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు వరంగల్ మిల్స్ కాలనీ ఎస్సైగా పనిచేస్తున్న ఆయన సోమవారం నుంచి నెక్కొండ ఎస్సైగా విధులు నిర్వర్తించారు. గతంలో నెక్కొండలో ప్రొబేషనరీ ఎస్సైగా పనిచేసిన శ్రవణ్ కుమార్‌కు మండల ప్రజలతో ఇప్పటికే పరిచయం ఉంది.

# పోటీ పరీక్షల అభ్యర్థులకు మెరుగైన వసతులు కల్పించాలి

▶▶గ్రంథాలయంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలి: అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య...



**మంచిర్యాల, నేటిధాత్రి:** విద్యార్థులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు గ్రంథాలయంలో మెరుగైన సదుపాయాలు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అధికారులను ఆదేశించారు. సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించిన ఆయన, విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థులతో మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో విద్యార్థులకు అవసరమైన వసతులను గుర్తించి, వాటిని మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రంథాలయంలోని మరుగుదొడ్లకు నీటి సౌకర్యం కల్పించడంతో పాటు, విద్యార్థులు, అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని తెలిపారు. గుర్తించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉంచాలి గ్రంథాలయం కోసం నూతనంగా కొనుగోలు చేసిన పోటీ పరీక్షల పుస్తకాలను పరిశీలించిన అదనపు కలెక్టర్, వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అవసరమైన పుస్తకాలు, అధ్యయన సామగ్రి అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ప్రణాళికాబద్ధంగా చదవాలని, నిరంతర సాధన చేస్తూ కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ఆయన సూచించారు. పట్టుదలతో కృషి చేస్తూ తమ లక్ష్యాలను చేరుకోవాలని అభ్యర్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాషాయ జెండాలకు రూ..లు 25,016 విరాళం.



**కల్వకుర్తి, నేటిధాత్రి:** విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని కల్వకుర్తిని కాషాయంగా మార్చాలని సోమవారం బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మరియు 14వ వార్డు కౌన్సిలర్ బావండ్ల మంజులమధు కాషాయ జెండాలకుగాను రూ. 25016/- లను విరాళంగా హిందూ ఐక్యవేదిక సభ్యులకు అందజేశారు. భారతీయ సంప్రదాయంలో కాషాయానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉందన్నారు. కాషాయ రంగు ధైర్యం, త్యాగం, ఆధ్యాత్మికత, ధర్మానికి ప్రతీకగా భావిస్తారన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా భక్తి భావాన్ని పెంచాలని ఉద్దేశంతో ఈ విరాళాన్ని అందజేశామని వారన్నారు. విరాళాన్ని ఇచ్చినందుకు హిందూ ఐక్యవేదిక సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు మురళీధర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, వీరెడ్డి మధు, మహేష్ రెడ్డి, రాఘవేందర్, శ్రీను, దామర్ల శేఖర్ ఉన్నారు.

# రోడ్లపై పశువులను వదిలితే రూ. 5 వేలు జరిమానా!

▶▶ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్లో ఎద్దు దాడి ఘటనపై మున్సిపల్ కమిషనర్ సీరియస్ హెచ్చరిక...



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట పట్టణంలో పశువులను రోడ్లపైకి స్వేచ్ఛగా వదిలే యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని నర్సంపేట మున్సిపల్ కమిషనర్ హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే 5 వేల రూపాయల జరిమానా విధించడంతో పాటు పశువులను గోశాలకు తరలిస్తామని స్పష్టం చేశారు. ఈ నెల 10వ తేదీన శనివారం ఎంగిలిపూల బతుకమ్మ పండుగ సందర్భంగా పట్టణంలోని ఒక బతుకమ్మ ప్రాంగణంలోకి హఠాత్తుగా ఒక ఎద్దు ప్రవేశించి ప్రజలపైకి రావడంతో ఇద్దరు వ్యక్తులు గాయపడిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనను మున్సిపల్ యంత్రాంగం సీరియస్‌గా పరిగణించింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పశువులను బహిరంగ ప్రదేశాలు, రోడ్లపై వదలడం వల్ల వాహన ప్రమాదాలు జరగడమే కాకుండా, ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. యజమానులు తమ పశువులను స్వంత స్థలాల్లో లేదా రక్షణ ఉన్న ప్రదేశాల్లోనే ఉంచుకోవాలని ఆదేశించారు. పట్టణ ప్రజల భద్రత దృష్ట్యా పశువుల యజమానులందరూ మున్సిపాలిటీకి సహకరించాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని కమిషనర్ స్పష్టం చేశారు.

# ఘనంగా రిటైర్డ్ ఎమ్మార్వో కుసుమ సత్యనారాయణ పుట్టినరోజు వేడుకలు.

▶▶వేడుకలకు హాజరైన వాకర్స్ అసోసియేషన్ స్నేహితులు..



**హనుమకొండ, నేటిధాత్రి:** వరంగల్ రెడ్ క్రాస్ సొసైటీ డైరెక్టర్, రిటైర్డ్ తహసిల్దార్ అయినటువంటి కుసుమ సత్యనారాయణ పుట్టినరోజు వేడుకలు ఓ సిటీ లోని వాకర్స్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ స్నేహితులు, బంధుమిత్రుల సమక్షంలో కుసుమ సత్యనారాయణకు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కుసుమ సత్యనారాయణ మాట్లాడుతూ ఈరోజు నా బర్త్ డే ను గుర్తుపెట్టుకొని ఉదయాన్నే కేక్ కట్ చేసి నాకు పుట్టినరోజు వేడుకలు తెలియజేసిన మిత్రులకు, శ్రేయోభిలాషులకు మరియు వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నారని ఆయన అన్నారు. మీరు చూపించిన ఈ ప్రేమ ఆప్యాయతలు నా జీవితాంతం గుర్తుండిపోయే విధంగా ఉన్నాయని, మీ అందరి సమక్షంలో ఈ సంవత్సరం నా పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని కుసుమ సత్యనారాయణ అన్నారు. ఈ వేడుకల్లో వాకర్స్ అసోసియేషన్ బందు మిత్రులు, శ్రేయోభిలాషులు లు పాల్గొన్నారు.





# రేవంత్ సర్కార్‌లో నమ్మకమైన వ్యూహకర్త..

## నయా 'ట్రబుల్ షూటర్' శ్రీధర్ బాబు!



### సీఎం రేవంత్ రెడ్డికి రైట్ హ్యాండ్ | పెట్టుబడుల వేటలో 'కీ'రోల్

మొదటి పేజీ తరువాయి

### విద్యావంతుడు,వివాదరహితుడు

తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీలోని అత్యంత సీనియర్, విద్యావంతుడైన మరియు వివాదరహితుడైన అగ్రనేతలలో ఒకరు. పెద్దపల్లి జిల్లా మంథనినియోజకవర్గం నుండి ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆయన, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలోనూ కీలకమైన మంత్రి పదవులను నిర్వహించారు. శ్రీధర్ బాబు 1969 మే 30న జన్మించారు. ఆయన తండ్రి దుద్దిళ్ల శ్రీపాద రావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్‌గా (1990-1994) పనిచేసిన ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు.ఢిల్లీ విశ్వవిద్యాలయం నుండి ఎల్.ఎల్.బి మరియు హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం నుండి పొలిటికల్ సైన్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. విద్యార్థి దశలో ఆయన నిజాం కాలేజ్ తరపున ఉత్తమ క్రికెటర్‌గా రాణించారు. 1999లో నక్సలైట్ల చేతిలో తండ్రి శ్రీపాద రావు హత్యకు గురైన అనంతరం, కుటుంబ రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తూ శ్రీధర్ బాబు క్రియాశీల రాజకీయాల్లోకి వచ్చారు. 1999 అసెంబ్లీ ఎన్నికల్లో మంథని నియోజకవర్గం నుండి పోటీ చేసి, 29 ఏళ్ల చిన్న వయసులోనే తొలిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. మంథని ప్రజలతో ఉన్న బలమైన అనుబంధం కారణంగా ఆయన ఐదుసార్లు శాసనసభకు ఎన్నికయ్యారు. తొలి విడత (1999-2004) ఎమ్మెల్యేగా ప్రతిపక్షంలో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడారు.రెండో విడత (2004-2009) వై.ఎస్. రాజశేఖర రెడ్డి హయాంలో భారీ మెజార్టీతో రెండోసారి గెలిచి, అసెంబ్లీలో ప్రభుత్వ విప్‌గా బాధ్యతలు నిర్వహించారు.మూడో విడత (2009-2014) మంథని నుండి వరుసగా మూడోసారి గెలిచి మొదటిసారి రాష్ట్ర క్యాబినెట్‌లో అడుగుపెట్టారు.నాల్గో విడత (2018-2023) తెలంగాణ ఏర్పాటైన తర్వాత 2018లో కాంగ్రెస్ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పటికీ మంథని నుండి ఘన విజయం సాధించి అసెంబ్లీలో పార్టీ గొంతుకగా నిలిచారు.ఐదో విడత (2023-ప్రస్తుతం) డిసెంబర్ 2023లో జరిగిన ఎన్నికల్లో 31,000కు పైగా ఓట్ల మెజార్టీతో 5వ సారి ఎ మ్మెల్యేగా గెలుపొంది, ప్రస్తుత రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో కీలక స్థానాన్ని దక్కించుకున్నారు.

ఉమ్మడి ఏపీ మరియు తెలంగాణ రాష్ట్రాలలో ఆయన పలు కీలక శాఖలను విజయవంతంగా నిర్వహించారు. వైఎస్సార్ క్యాబినెట్‌లో ఉన్నత విద్యాశాఖ మంత్రిగా(2009ꟷ2010) పనిచేశారు.ఈ కాలంలోనే తన నియోజకవర్గమైన మంథనిలో జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కాలేజీని ఏర్పాటు చేయించి వెనుకబడిన ప్రాంత యువతకు సాంకేతిక విద్యను చేరువ చేశారు. కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో పౌరసరఫరాల శాఖ మంత్రిగా(2010-2014) రేషన్ పంపిణీ వ్యవస్థలో కీలక సంస్కరణలు తెచ్చారు. ప్రస్తుతం తెలంగాణలో సమాచార సాంకేతిక (ఐటీ), ఎలక్ట్రానిక్స్ ఉ కమ్యూనికేషన్స్, పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖల మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్‌ను అంతర్జాతీయ ఏఐ (ఏఐ) క్యాపిటల్‌గా మార్చడం మరియు ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారు.రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ స్థాయిలోనూ కాంగ్రెస్ అధిష్టా నం వద్ద శ్రీధర్ బాబుకు మంచి గుర్తింపు ఉంది. సుదీర్ఘ కాలం పాటు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడిగా పనిచేశారు.తెలంగాణ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు.ఏఐసీసీ కార్యదర్శిగా నియమితులై, కర్ణాటక ఎన్నికల సమయంలో (కళ్యాణ కర్ణాటక ఇన్‌ఛార్జ్‌గా) పార్టీ విజయానికి వ్యూహాత్మకంగా శ్రమించారు. శ్రీధర్ బాబు భార్య శైలజా రామయ్యర్ తెలంగాణ కేడర్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారిణి. వీరికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. మేధావిగా, మఅదుస్వభావిగా పేరున్న శ్రీధర్ బాబు రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేకమైన క్లీన్ ఇమేజ్‌ను సొంతం చేసుకున్నారు.

### రేవంత్‌కు అత్యంత సన్నిహితుడు

ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా, నమ్మకమైన వ్యూహకర్తగా మం త్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వంలో మరియు కాంగ్రెస్ పార్టీలో అత్యంత కీలకమైన పాత్రను పోషిస్తున్నారు. వీరిద్దరి మధ్య ఉన్న బలమైన రాజకీయ, పరిపాలనా బంధానికి సంబంధించి కొన్ని ముఖ్యమైన అంశాలీవిధంగా వున్నాయి. ప్రభుత్వానికి లేదా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాజకీయంగా ఏదైనా సవాలు ఎదురైనప్పుడు శ్రీధర్ బాబు ఎల్లప్పుడూ ముందుండి రక్షణ కవచంలా నిలుస్తుంటారు.ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి చేసిన కొన్ని రాజకీయ వ్యాఖ్యలను ప్రతిపక్షాలు వివాదం చేయాలని చూసినప్పుడు, శ్రీధర్ బాబు ప్రెస్ మీట్ పెట్టి మరీ ఆ వ్యాఖ్యల వెనుక ఉన్న అసలు ఉద్దేశాన్ని పక్కాగా వివరించి ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టారు. పార్టీ పరంగా, ప్రభుత్వ పరంగా సీఎం రేవంత్ రెడ్డి తీసుకునే కీలక నిర్ణయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారు. తెలంగాణకు అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించే విషయంలో సీఎం రేవంత్ రెడ్డికి అత్యంత నమ్మకమైన భాగస్వామి శ్రీధర్ బాబు.దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ సదస్సుల నుండి లండన్, అమెరికా పర్యటనల వరకు ముఖ్యమంత్రితో కలిసి శ్రీధర్ బాబు ప్రతి అడుగులోనూ భాగస్వామిగా నిలిచారు. ప్రపంచ దేశాల దిగ్గజ కం పెనీల సీఈఓలతో చర్చలు జరిపేటప్పుడు సీఎం రేవంత్ రెడ్డి పక్కన ఉండి ఒప్పందాలను ఖరారు చేయడంలో శ్రీధర్ బాబు తన మేధస్సును, అనుభవాన్ని ఉపయోగిస్తున్నారు.

శ్రీధర్ బాబుకు ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన సుదీర్ఘ అనుభవం ఉంది. గతంలో ఉమ్మడి ఏపీ లో శాసనసభా వ్యవహారాల మంత్రిగా చేసిన అనుభవం ఉండటంతో, రేవంత్ రెడ్డి ఆయనకు ప్రస్తుత తెలంగాణ అసెంబ్లీలోనూ అదే బాధ్యతను అప్పగించారు.అసెంబ్లీలో ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని లేదా సీఎం రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని వ్యూహాలు పన్నినప్పుడు, సభాపరమైన రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ తెలిసిన శ్రీధర్ బాబు చాలా హుందాగా, సమర్థవంతంగా సభను నడిపి స్తూ ప్రభుత్వానికి అండగా నిలుస్తారు.రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో శ్రీధర్ బాబుకు ఉన్న ప్రాధాన్యతను ఆయనకు కేటాయించిన పోర్ట్‌ఫోలియోల ద్వారా స్పష్టంగా అర్థం చేసుకోవచ్చు 1.సమా చార సాంకేతిక శాఖ (ఐటీ) 2.ఎలక్ట్రానిక్స్ ఉ కమ్యూనికేషన్స్, 3.పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ. 4.శాసనసభా వ్యవహారాల శాఖ.రాష్ట్ర ఆర్థిక రంగాన్ని మరియు భవిష్యత్ అభివఅద్ధిని శా సించే ఈ నాలుగు శాఖలను శ్రీధర్ బాబుకు అప్పగించడమే రేవంత్ రెడ్డికి ఆయనపై ఉన్న అ పారమైన నమ్మకానికి నిదర్శనం. శ్రీధర్‌బాబు ప్రభుత్వానికి, పార్టీకి మధ్య సమన్వయకర్తగా అద్భుతమైన పాత్ర పోషిస్తున్నారు. ఇటీవల మంత్రి శ్రీధర్ బాబు స్వయంగా మాట్లాడుతూ... ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మరియు టీపీసీసీ అధ్యక్షుడు మ హేశ్ కుమార్ గౌడ్‌ల మధ్య అత్యుత్తమమైనరాజకీయ, పరిపాలనా సమన్వయం ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వ విజన్, పార్టీ నిర్మాణం ఒ కే దిశలో సాగుతూ రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని మళ్లీ అధి కారంలోకి తీసుకురావడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.క్లీన్ ఇమేజ్ మరియు సీనియారిటీ ఉన్న శ్రీధర్ బాబు లాంటి నేత పక్కన ఉండటం సీఎం రేవంత్ రెడ్డికి కూడా ప్రభుత్వ నిర్వహణలో ఒక పెద్ద బలంగా మారింది.

### మృదుస్వభావి, అజాతశత్రువు

దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలంగాణ రాజకీయాల్లో మృదుస్వభావం, హుందాతనం మరియు వివాదరహిత వ్యక్తిత్వంతో పార్టీలకతీతంగా 'అజాతశత్రువు'గా గుర్తింపు పొందారు. శాసనసభా వ్యవహా రాల నిర్వహణలో సమదఅష్టిని కలిగి ఉండటంతో పాటు విపక్షాల నుండి సైతం ఆయన ప్రత్యేక గౌరవాన్ని అందుకుంటున్నారు. తెలంగాణ ఐటీ, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్ని పార్టీల నేతలతో హుందాగా, గౌరవపూర్వకంగా వ్యవహరించే తీరు ఆయనకురాజకీయంగా అత్యంత సానుకూలమైన 'మైలేజీ'ని అందిస్తోంది. తీవ్రమైన రాజకీయ విభేదాలు, వ్యక్తిగత దూషణలు ఉండే ప్రస్తుత రాజకీయ వాతావరణంలో, ఆయన అనుసరిస్తున్న ఈ విలక్షణ శైలి అందరి మన్ననలు అందుకుంటోంది. శాసనసభా వ్యవహారాల మంత్రిగా సభను నడి పించడంలో ఆయన హుందాతనం ప్రభుత్వానికి పెద్ద అండగా మారుతోంది. ప్రతిపక్షాలు సభ లో ఆందోళనకు దిగినప్పుడు, శ్రీధర్ బాబు ఆవేశపడకుండా రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ ఆధారంగా చాలా లాజికల్‌గా, మర్యాదపూర్వకంగా సమాధానాలిస్తారు. విపక్ష నేతలను నొప్పించకుండానే సభను సజావుగా సాగేలా చేయడంలో ఆయనకున్న 'కన్సెన్సస్ బిల్డర్' (అందరినీ కలుపుపోయే) ఇమేజ్ ప్రభుత్వానికి అసెంబ్లీలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా మైలేజీ తెచ్చిపెడుతోంది.పార్టీలో లేదా ప్రభుత్వంలో ఇతర నేతలు ఎవరైనా ప్రతిపక్షాలపై తీవ్రమైన లేదా వివాదాస్పద వ్యాఖ్యలు చేసినప్పుడు, శ్రీధర్ బాబు రంగంలోకి దిగి పరిస్థితిని చక్కదిద్దుతారు. అన్ని పార్టీల నేతలతో సత్సంబంధాలు ఉండటం వల్ల, ఆయన మాట్లాడే మాటలను విపక్షాలు కూడా గౌరవిస్తాయి. ఈ హుందాతనం వల్ల రాజకీయ ఉద్రిక్తతలు తగ్గి, ప్రభుత్వంపై ప్రజల్లో సానుకూల ముద్ర పడుతుంది. ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రిగా ఉన్న శ్రీధర్ బాబు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించడం పారిశ్రామిక రంగానికి పెద్ద భరోసాని ఇస్తోంది.పెట్టుబడిదారులు మరి యు పారిశ్రామికవేత్తలు స్థిరమైన, వివాదరహిత వాతావరణాన్ని కోరుకుంటారు. శ్రీధర్ బాబు ఎప్పుడూ అనవసర రాజకీయ గొడవల్లో జోక్యం చేసుకోకుండా, కేవలం రాష్ట్ర అభివృద్ధి, ఫ్యూచర్ సిటీ మరియు ఏఐ ప్రాజెక్టులపైనే దృష్టి పెట్టడం వల్ల అంతర్జాతీయ సంస్థలు ఆయనతో చర్చలు జరపడానికి మరింత ఆసక్తి చూపిస్తున్నాయి. ఈ హుందాతనమే ఆయనకు సొంత నియోజకవ ర్గంలో శ్రీరామరక్షగా నిలిచింది. మంథనిలో కాంగ్రెస్ సాంప్రదాయ ఓటర్లతో పాటు, ఆయన వ్యక్తిత్వాన్ని ఇష్టపడే ఇతర పార్టీల సానుభూతిపరులు కూడా ఆయనకు ఓటు వేస్తుంటారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా, పలుమార్లు మంత్రిగా చేసినా ఆయనపై ఎలాంటి అవినీతి లేదా కక్షసాధింపు రాజకీయాల ముద్ర పడకపోవడమే ఆయన రాజకీయ జీవితానికి అతిపెద్ద మైలేజీ. అహంకారం లేని, మేధోసంపన్నమైన ఆయన శైలి కారణంగా కాంగ్రెస్ అధిష్టానం మరియు ముఖ్యమంత్రి రే వంత్ రెడ్డి ఆయనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. సంక్లిష్టమైన సమస్యలు వచ్చినప్పుడు రేవంత్ రెడ్డి సైతం శ్రీధర్ బాబు సలహాలను తీసుకుంటారు.మొత్తంగా, దుద్దిళ్ల శ్రీధర్ బాబు అనుసరించే ఈ 'రాజకీయ సంస్కారం' ఆయనను కేవలం ఒక పార్టీ నాయకుడిగానే కాకుండా, తెలంగాణ రాజకీయాల్లో ఒక ఉన్నతమైన స్థానంలో నిలబెట్టి, నిరంతర మైలేజీని అందిస్తోంది.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

# కరువు కాంగ్రెస్ పాపం.. రైతులకు శాపం!

మొదటి పేజీ తరువాయి

### నీళ్లున్నా మోటార్లు నడపరా?

దేవాదుల, కన్నెపల్లి పంప్‌హౌస్, పాలమూరు ప్రాజెక్టుల నిర్వహణలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. సమ్మక్క సాగర్ వద్ద నీటి ప్రవాహం ఉన్నప్పటికీ దేవాదుల మోటార్లను పూర్తిస్థాయిలో నడపడం లేదన్నారు. మోటార్లను పదేపదే ఆన్ చేసి నిలిపివేయడం వల్ల వాటి పనితీరుపై ప్రభావం పడుతుందని చెప్పినా పట్టించుకోవడం లేదని విమర్శించారు. దేవాదులలో మోటార్ల బేరింగులు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు.

కల్వకుర్తిలో ఐదు మోటార్లను నిరంతరం నడిపితే పాలమూరు ప్రాంతంలోని విస్తారమైన భూములకు సాగునీరు అందించే అవకాశం ఉందన్నారు. ప్రాజెక్టుల పనులను సకాలంలో పూర్తి చేసి ఉంటే పాలమూరు ప్రాజెక్టులో 50 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే అవకాశం ఉండేదని చెప్పారు. నీళ్లు ఉన్న చోట మోటార్లు నడపకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు.

### పాలమూరు ప్రజలకు అన్యాయం

కృష్ణా జలాలను ఇతర ప్రాంతాలకు తరలించే ప్రయత్నాలు జరుగుతున్నా, తెలంగాణలోని ప్రాజెక్టులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవడం లేదని హరీశ్‌రావు ఆరోపించారు. దేవాదుల, పాలమూరు ప్రాజెక్టుల ద్వారా రైతులకు నీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. గతంలో కేసీఆర్ ప్రారంభించిన ప్రాజెక్టుల రిజర్వాయర్లను ఇప్పటికీ ఎందుకు పూర్తిస్థాయిలో నింపలేకపోతున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వ వైఫల్యాల వల్లే వరంగల్, పాలమూరు ప్రాంతాల్లో రైతులు కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్నారని విమర్శించారు.

### సింగూరు ప్రాజెక్టు ఖాళీగా ఎందుకు?

సింగూరు ప్రాజెక్టు నిర్వహణలోనూ ప్రభుత్వం విఫలమైందని హరీశ్‌రావు ఆరోపించారు. గత ఏడాది ప్రాజెక్టులో 29 టీఎంసీల నీరు ఉన్నప్పటికీ, మరమ్మతుల పేరుతో నీటిని విడుదల చేశారని, పనులు మాత్రం పూర్తి చేయలేదని విమర్శించారు. ప్రస్తుతం ప్రాజెక్టులో సుమారు మూడు టీఎంసీల నీరు మాత్రమే ఉందని, అందులో కొంత డెడ్ స్టోరేజీకి పరిమితమైందని పేర్కొన్నారు.

సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలతో పాటు హైదరాబాద్‌కు నీటిని అందించే ఈ ప్రాజెక్టును నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. తాగునీరు, సాగునీటి అవసరాలు ఉన్న సమయంలో మద్యం తయారీ సంస్థలకు నీటి కేటాయింపులపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీడీఎల్, ఓహెచ్ఈఎల్, ఐఐటీ హైదరాబాద్ వంటి సంస్థలకు నీటి వినియోగంపై నోటీసులు ఇచ్చే పరిస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు.

### రైతులపై కేసులు.. నీటి కేటాయింపుల్లో వివక్ష

జూరాలలో పంటలను కాపాడుకునేందుకు నీటిని తీసుకున్న రైతులపై నాన్‌బెయిలబుల్ కేసులు పెట్టారని హరీశ్‌రావు ఆరోపించారు. లగచర్ల రైతులకు బేడీలు వేసిన ప్రభుత్వం, రైతుల సమస్యలను ఎందుకు పరిష్కరించడం లేదని ప్రశ్నించారు. వ్యవసాయానికి నీరు తీసుకున్న రైతులపై కఠిన చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం, మద్యం తయారీకి నీటి కేటాయింపుల విషయంలోనూ అదే నిబంధనలు పాటిస్తుందా అని నిలదీశారు. నీటి కేటాయింపులపై ప్రభుత్వం సమగ్ర వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు.

### వలసలతో రైతు కూలీల అవస్థలు

ఉపాధి కోసం పాలమూరు ప్రాంతానికి చెందిన వ్యవసాయ కూలీలు కర్ణాటకకు వలస వెళ్తూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. గద్వాల జిల్లాకు చెందిన పలువురు కూలీలు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోగా, మరికొందరు తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. బాధితుల్లో ఎక్కువ మంది దళిత కుటుంబాలకు చెందిన వారేనని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వలసలు వెళ్లిన వారిని తిరిగి తీసుకొచ్చామని, కాంగ్రెస్ పాలనలో మళ్లీ వలసలు పెరుగుతున్నాయని విమర్శించారు.

యాసంగిలో పంటలు వేయవద్దని సూచిస్తే రైతులు, వ్యవసాయ కూలీలు ఎలా బతకాలని ప్రశ్నించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్షేత్రస్థాయిలో ఎంతమందికి అందిందో ప్రభుత్వం వెల్లడించాలని డిమాండ్ చేశారు. రైతు కూలీలకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని కోరారు.

### రైతు బీమా సొమ్ము ఏదీ?

రైతు బీమా అమలులో జాప్యం జరుగుతోందని హరీశ్‌రావు ఆరోపించారు. ఆగస్టు నుంచి మరణించిన పలువురు రైతుల కుటుంబాలకు బీమా సొమ్ము అందలేదని పేర్కొన్నారు. రైతు బంధు, రైతు బీమా సహా వ్యవసాయ పథకాల నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రానికి లేఖలు రాయడంతో సరిపెట్టకుండా, రైతులకు ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రకటించాలని అన్నారు.

# ఆటో డ్రైవర్ కుమారుడికి పీహెచ్‌డీ



- శాతవాహన విశ్వవిద్యాలయం నుంచి వాణిజ్యశాస్త్రంలో డాక్టరేట్‌కు అర్హత
- ఖానాపూర్ మండలం దబీర్‌పేట యువకుడి ఘనత

వరంగల్, నేటిధాత్రి:

సామాన్య కుటుంబంలో పుట్టి అసాధారణ విజయాన్ని సాధించారు నోముల సందీప్. కుటుంబ పోషణ కోసం ఆటో నడుపుతున్న తండ్రి కష్టాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత విద్యలో రాణించారు. శాతవాహన విశ్వవిద్యాలయం నుంచి వాణిజ్యశాస్త్రంలో పీహెచ్‌డీ పట్టా పొందేందుకు అర్హత సాధించి ఆదర్శంగా నిలిచారు.

వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం దబీర్‌పేట గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ నోముల భాస్కర్, నాగరాణి దంపతుల కుమారుడు సందీప్. శాతవాహన విశ్వవిద్యాలయం వాణిజ్యశాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ డి. హరికాంత్ పర్యవేక్షణలో 'భారతదేశంలోని స్వతంత్ర ఆరోగ్య బీమా కంపెనీల ఆర్థిక పనితీరు-ఒక అధ్యయనం' అనే అంశంపై పరిశోధన పూర్తి చేశారు.

### తండ్రి కష్టానికి ప్రతిఫలం

కుటుంబ ఆర్థిక పరిస్థితులు అంతంతమాత్రంగా ఉన్నా సందీప్ చదువుపై దృష్టి సారించారు. కుటుంబ బాధ్యతలను మోస్తూ తండ్రి పడుతున్న కష్టాన్ని గుర్తించి, విద్యనే తన లక్ష్యంగా



ఎంచుకున్నారు. పట్టుదల, నిరంతర కృషితో పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసి డాక్టరేట్‌కు అర్హత సాధించారు. తండ్రి ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తుండగా, కుమారుడు ఉన్నత విద్యలో ఈ స్థాయికి ఎదగడం విశేషం.

### అధికారిక ప్రకటన విడుదల

సందీప్ పీహెచ్‌డీ పట్టా ప్రదానానికి అర్హత సాధించినట్లు శాతవాహన విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ డి. సురేష్‌కుమార్ అక్టోబరు 7, 2026న అధికారిక ప్రకటన విడుదల చేశారు. సందీప్ సాధించిన విజయంపై కుటుంబ సభ్యులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. పరిశోధన పర్యవేక్షకులు డాక్టర్ డి. హరికాంత్, అధ్యాపకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు ఆయనను అభినందించారు. గ్రామీణ ప్రాంత యువతకు సందీప్ విజయం స్ఫూర్తిగా నిలుస్తోంది.

# హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో ములుగు జిల్లా ఆర్టీఐ కన్వీనర్ బండారి మధుకర్‌కు ప్రత్యేక గుర్తింపు



జాతీయ చైర్మన్ బొమ్మరబోయిన కేశవులు,రాష్ట్ర కన్వీనర్ గాడిపల్లి మధు సమక్షంలో ఘనంగా సత్కారం.

హైదరాబాద్, నేటిధాత్రి:

హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో 'సమాచార హక్కు పరిరక్షణ సమితి ఉ ఎలక్షన్ వాచ్ కమిటీ, భారతదేశం' ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) ఆవిర్భావ దినోత్సవ సదస్సు అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్, ఎమ్మెల్సీ డా. బండ ప్రకాష్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ వేదికపై సమాచార హక్కు పరిరక్షణ సమితి ములుగు జిల్లా కన్వీనర్ బండారి మధుకర్ ని ఎమ్మెల్సీ డా. బండ ప్రకాష్, సంస్థ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ శాలువా కప్పి, జ్ఞాపికను (మెమెంటో) అందజేసి ఘనంగా సత్కరించారు. ములుగు జిల్లా పరిధిలో ప్రజలకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పిస్తూ, పారదర్శక సమాజం కోసం మధుకర్ చేస్తున్న సేవలను ప్రముఖులు ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర కన్వీనర్ గాడిపల్లి మధుతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లా జిల్లా కన్వీనర్ మాడ నర్సయ్య, వివిధ జిల్లాల కన్వీనర్లు, కో-ఆర్డినేటర్లు మరియు కమిటీ ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమాజంలో అవినీతి నిర్మూలనకు, పేద ప్రజల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఆర్టీఐ చట్టాన్ని ఆయుధంగా ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా వక్తలు పిలుపునిచ్చారు. సన్మానం పొందిన బండారి మధుకర్ కి పలువురు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999